1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
శుక్రవారం | జనవరి 10, 2025 | www.navatelangana.com

క్యాలెండర్ ఆవిష్కరించిన పీఏసీఎస్ చైర్మన్

నవతెలంగాణ-వర్ని

మండలంలోని జాకోరా సొసైటీ కార్యాలయం వద్ద సొసైటీ అధ్యక్షులు బర్దావల్ దశరథ్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కెంపులు సాయిలు, జీ.విష్ణు వర్ధన్ గౌడ్, నరెడ్ల సాయిలు, డి.సరిచంద్, లచ్చిరామ్, శంకర్ పటేల్, ఏఎంసీ డైరెక్టర్ రమేష్ గౌడ్, గ్రామ పెద్దలు, రైతులు, సెక్రటరీ రామకృష్ణయ్య, సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పలువురు

మగ శిశువు మృతదేహం లభ్యం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బోర్గం గ్రామంలో గుర్తుతెలియని మగ శిశువు లభ్యమైంది. వివరాలిలా ఉన్నాయి.. గురువారం ఉదయం 8 గంటల ప్రాంతంలో మగ శిశువును కుక్కలు పీక్కు తింటున్నాయని గ్రామస్తుల సమాచారం మేరకు గ్రామ కార్యదర్శి బి.రాణి ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. పోతాడి శంకర్ ఇంటి పక్కనున్న ఖాళీ స్థలంలో సోయా కుప్పల సమీపంలో మృతదేహాన్ని గుర్తించారు. ఆమె వెంటనే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సమాచారం అందించారు.



ద్విచక్ర వాహనాదారులు తప్పక హెల్మెట్ ధరించాలి

- చైనా మాంజా వాడకం నిషేధం
- జాతీయ రోడ్డు భద్రతా మాహెూత్సవాలు-2025 అవగాహన కార్యక్రమంలో వక్తల పిలుపు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ద్విచక్ర వాహనాదారులు తప్పక హెల్మెట్ ధరించాలని జాతీయ రోడ్డు భద్రత మహెూత్సవాల అవగాహన కార్యక్రమంలో వక్తలు పిలుపునిచ్చారు. గురువారం నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమిషనర్ సి.హెచ్.సింధూశర్మ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రతా మాహెూత్సవాలు-2025పై అవగాహన కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, జిల్లా జడ్జి సునీతా కుంచాల, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి, అదనపు డి.సి.పి (అడ్మిన్) జి.బస్వారెడ్డి, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ దుర్గా ప్రమీల, ఆర్.టి.ఓ జె.ఉమామహేశ్వరరావు హాజరై జెండా ఊపి ద్విచక్ర వాహన ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.. నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని ద్విచక్ర వాహనాదారులు తమ వ్యక్తిగత రక్షణ నిమిత్తం తప్పక హెల్మెట్ ధరించాలని అన్నారు. అదేవిధంగా హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపిన ట్రిబల్ రైడింగ్ చేసిన వాహనాదారులు వాహనానికి సంబంధించిన పత్రాలు చూపించకపోయినా.. వారిపై మోటారు వెహికిల్ చట్టం కింద కేసులు నమోదు చేయనున్నట్టు తెలిపారు. ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్ ధరించడం వలన తమప్రాణాలను కాపాడుకున్న వారవుతారని, దాని వలన తమ కుటుంబ సభ్యులు కూడా ఎంతో సంతోషంగా ఉంటారని, హెల్మెట్ ధరించలేని సమయంలో ప్రమాదవశాత్తుగా ఏదైనా ప్రమాదానికి గురై ఆ ప్రమాదంలో గాయాలపాలు కావచ్చునని తెలిపారు. లేదా ప్రమాదంలో మృతి చెందితే ఆ కుటుంబాన్ని కన్నీటి పాలు చేసే పరిస్థితి వస్తుందని, కావున ప్రతిఒక్కరూ హెల్మెటు ధరించి తమ ప్రాణాలను కాపాడుకోవడమే కాకుండా తన కుటుంబాన్ని సురక్షితంగా కాపాడుకున్నవారు అవుతారని తెలిపారు. ప్రజల రక్షణ కోసం అన్నిచర్యలు తీసుకుంటున్నామని అందులో భాగంగా వాహనాల తనిఖీలు, డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు వాహనాదారులు తప్పక వాహనానికి సంబంధించిన కాగితాలు తమవద్ద ఉంచుకోవాలని, ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, వాహనాలను అతివేగంగా నడవపద్దని, ట్రిబల్ రైడింగ్ చేయవద్దని సూచించారు. చైనా మాంజా ఎవ్వరయినా నిలువ ఉంచినా.. అమ్మినా, అమ్మడానికి ఎవరైనా ప్రోత్సహించినా వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. చైనా మాంజను బయట పడేసినట్లయితే ప్రజలకు, జంతువులకు ప్రమాదం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. అనంతరం జిల్లా జడ్జి సునీత కుంచాల మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనాదారులు తప్పకుండా హెల్మెటు ధరించాలని, ప్రజలందరూ తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలని అన్నారు. ఈ సందర్భంగా ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం హెల్మెట్లు ధరించిన వారికి గులాబీ పువ్వులు ఇచ్చి అభినందించారు. హెల్మెటు ధరించని వారికి కొత్త హెల్మెట్లు ఇచ్చి హెల్మెటు తప్పకుండా ధరించాలని సూచనలు ఇచ్చారు. అనంతరం ద్విచక్ర వాహనాల ర్యాలీ ఎన్.టి.ఆర్ చౌరస్తా నుంచి ప్రారంభమై కోర్టు చౌరస్తా, గ్లామర్ హెూటల్, తిలక్‌గార్డెన్, ప్రభుత్వ హాస్పిటల్, దేవి రోడ్డు, నెహ్రూ పార్కు, ఆర్.టి.సి బస్టాండ్, రైల్వే స్టేషన్, పోలీస్ హెడ్ క్వార్టర్‌కు చేరుకుంది. ఈ కార్యక్రమంలో మొదటి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్‌రావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఖుష్బు ఉపాధ్యాయా, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గోపిక్రిష్ణ, ఆర్మూర్, బోధన్ ఎమ్.వి.ఐలు జి.వివేకనందరెడ్డి, కె.అజయ్ కుమార్ నిజామాబాద్ ఎ.సి.పి రాజా వెంకటరెడ్డి. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, నిజామాబాద్ డివిజన్ సిఐలు, ఎస్.ఐలు, రిజర్వు ఇన్‌స్పెక్టర్స్ సతీష్ కుమార్, శ్రీనివాస్, తిరుపతి, ట్రాఫిక్ ఎస్.ఐలు చంద్రమోహన్ రహమత్ ఉల్లా, ఆర్.ఎస్.ఐలు బి.సుమన్, దాదాపు 300 ద్విచక్ర వాహనాదారులు (ట్రాఫిక్ సిబ్బంది, ఎ.ఆర్ సిబ్బంది, సివిల్ సిబ్బంది, స్పెషల్ పార్టీ, మహిళా సిబ్బంది, హెూమ్ గార్డ్స్ సిబ్బంది) పాల్గొన్నారు.


ద్విచక్రవాహనదారుడికి హెల్మెట్ అందజేస్తూ అవగాహన కల్పిస్తున్న జిల్లా జడ్జి


ద్విచక్రవాహన ర్యాలీలో పాల్గొన్న పోలీసు అధికారులు, సిబ్బంది


జిల్లా కలెక్టర్, అధికారులతో భేటీ అయిన మైనారిటీ కమిషన్ చైర్మెన్ తారిఖ్ అన్సారీ

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ
- జిల్లా కలెక్టర్‌తో భేటీ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

మైనారిటీల అభ్యున్నతిని కాంక్షిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ సూచించారు. గురువారం ఆయన నిజామాబాద్ నగర పర్యటనకు విచ్చేసిన సందర్భంగా అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. స్థానిక రోడ్లు - భవనాల శాఖ అతిథి గృహంలో ఆయన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో పాటు ఇతర జిల్లా అధికారులతో భేటీ అయ్యారు. జిల్లాలో మైనారిటీ వర్గాల స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. మైనారిటీల కోసం ఉద్దేశించిన సంక్షేమ, అభివృద్ధి పథకాల గురించి అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని చైర్మన్ తారిఖ్ అన్సారీ అధికారులకు సూచించారు. ఇందిరమ్మ మహిళా శక్తి పథకం కింద ప్రభుత్వం మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్నందున, అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో మైనారిటీ వర్గాలకు సరైన ప్రాతినిధ్యం లభించేలా జిల్లా యంత్రాంగం తరపున చొరవ చూపాలన్నారు. మైనారిటీలపై దాడులు జరిగిన సందర్భాలలో పోలీస్ అధికారులు సత్వరమే స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

బాల్కొండ మండలం జలాల్పూర్, వేల్పూర్‌లలో ముస్లిం శ్మశాన వాటిక స్థలాలు ఆక్రమణకు గురైనట్లు కమిషన్ దృష్టికి వచ్చిందని, క్షేత్రస్థాయి పరిశీలన జరపాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే, కమ్మర్‌పల్లి మండలం నర్సాపూర్ గ్రామంలో చర్చి నిర్మాణానికి నిబంధనల మేరకు అనుమతులు మంజూరు చేయాలన్నారు. నిజామాబాద్ నగర సమీపంలోని సారంగపూర్ వద్ద ఈ నెల 19, 20, 21 తేదీలలో జరిగే ఇజ్తెమాకు నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల నుంచి సుమారు 30 వేల పైచిలుకు మంది హాజరయ్యే అవకాశం ఉన్నందున తాగునీటి వసతి, శానిటేషన్ వంటి సదుపాయాలు కల్పించాలని నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్‌రెడ్డికి సూచించారు. అనంతరం మైనారిటీ వర్గాల వారి నుంచి కమిషన్ చైర్మన్ విజ్ఞాపనలు స్వీకరించారు. సమావేశంలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యులు

నవతెలంగాణ-బోధన్‌టౌన్

బోధన్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జేసీ)ని గురువారం జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ ఎలా ఉందో పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై, పారిశుధ్య నిర్వహణపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మధ్యాహ్న భోజనం పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థుల నుంచి వివరాలు సేకరించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్ పద్మాసింగ్, రమణ, సునీత, న్యాయవాది కళ్యాణి తదితరులున్నారు.


విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

రవాణా శాఖ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు


ముగ్గులు వేస్తున్న దృశ్యం

నవతెలంగాణ-కామారెడ్డి

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రహదారి భద్రతపై గురువారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి కె.శ్రీనివాస్‌రెడ్డితో పాటు మోటార్ వాహన తనిఖీ అధికారులు, సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారులు, ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

భవిత పాఠశాలలో..

రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి జిల్లా కేంద్రంలోని భవిత పాఠశాలలో ముఖ్య అతిథిగా పాల్గొని భవిత స్కూల్ విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి కే. శ్రీనివాస్‌రెడ్డితో పాటు మోటార్ వాహన తనిఖీ అధికారులు, సహాయక మోటార్ వాహన తనిఖీ అధికారులు, ట్రాన్స్‌పోర్ట్ కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు ఎరువులు అమ్మితే చర్యలు

నవతెలంగాణ-నిజాంసాగర్

అధిక ధరలకు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని బిచ్కుంద డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఇంద్రసేన్ అన్నారు. గురువారం ఆయన ఉమ్మడి నిజాంసాగర్ మండలంలో ఎరువుల దుకాణాలను, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను, గాయత్రి చక్కర కర్మగారంలో ఉన్న ఎరువుల గోదాంను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధార్ కార్డు తీసుకువచ్చిన రైతులకు ఇపిఓఎస్ యంత్రం ద్వారా మాత్రమే రైతులకు ఎరువులు విక్రయించాలని ఆమె దుకాణం దారులను ఆదేశించారు. యూరియా, ఇతర ఎరువుల నిలువలు, నిలువ పట్టికలు, నిల్వ రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. యూరియా కొరత లేకుండా రైతులకు అవసరమైన ఎరువులు ఎప్పటికప్పుడు సరఫరా చేయిస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమర్ ప్రసాద్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చైనా మాంజ అమ్మినా.. కలిగి ఉన్నా..

చట్టపరమైన కఠిన చర్యలు

- జిల్లా వ్యాప్తంగా టాస్క్‌ఫోర్సు దాడులు
- ఇప్పటికే 65 బెండల చైనా మాంజా స్వాధీనం
- కేసు నమోదు
- జిల్లా ఎస్పీ సింధు శర్మ

నవతెలంగాణ-కామారెడ్డి

ఎవరైనా చైనా మాంజ అమ్మినా.. కలిగి ఉన్నా.. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు. గురువారం ఆమె ప్రత్యేకంగా మాట్లాడారు. ఇదివరకే చైనా మాంజపై నిషేధం విధించినట్టు తెలిపారు. దేవునిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేసి 65 బెండల్స్ చైనా మాంజను సీజ్ చేసినట్టు పేర్కొన్నారు. రాబోయే సంక్రాంతి పండగ సందర్భంగా చైనా మాంజ విక్రయించే దుకాణాలపై అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారని, నైలాన్, సింథటిక్ దారాలతో తయారుచేసే ఈ చైనా మాంజాలతో పర్యవరణానికి విపత్తుగా మారడంతో పాటు చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం అమ్మినా, కొనుగోలు చేసినా నేరమేనని పేర్కొన్నారు. చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా కూడా ఉందన్నారు. చైనా మాంజ విక్రయిస్తే టాస్క్‌ఫోర్స్ లేదా సిసియస్ సిఐ శ్రీ శ్రీనివాస్ 8712686112 నెంబర్‌కు సమాచారం అందించాలన్నారు.



పైపుల రికవరీ ప్రారంభం

- నవతెలంగాణ వార్తకు స్పందన

నవతెలంగాణ-మోర్తాడ్

మండలంలో పైపుల రికవరీ ప్రారంభమైంది. 'ప్యాకేజ్ 21 పైపులు వేశారా.. అమ్మేశారా..?' అనే శీర్షికన సోమవారం నవతెలంగాణలో కథనం ప్రచురితమవడంతో అధికారులు స్పందించారు. అందులో భాగంగా పైపులను రికవరీ చేస్తున్నారు.

గత ప్రభుత్వం ప్యాకేజ్ 21 ద్వారా రైతులకు నీరు అందించడానికి మెగా కన్‌స్ట్రక్షన్‌కు కాంట్రాక్ట్ అందజేయడంతో కంపెనీ వారు పైపులను ఏర్పాటు చేసి నీటిని అందించడానికి గానూ పైపులను పనిప్రదేశంలో నిల్వ ఉంచారు. వాటిని స్థానిక జేసీబీ ఓనర్లు వ్యాపారం చేసుకుని తరలిస్తుండటంతో అధికారులు సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. పోలీసులు జేసీబీ ఓనర్‌లను పిలిపించి మందలిస్తూ తక్షణమే తరలించిన పైపులను పోలీస్‌స్టేషన్‌కు తరలించాలని ఆదేశించినట్టు తెలుస్తోంది. మోర్తాడ్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, భీంగల్ పోలీసులు రంగ ప్రవేశం చేసి మోర్తాడ్, ఏర్గట్ల మండలంలోని గ్రామాల్లో ఉన్న పైపులను శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అయితే మొత్తం 1263 పైపులు మాయమైనట్టు తెలిసింది. అందులో భాగంగా కొన్ని మాత్రమే రికవరీ అయ్యాయి.


ట్రాక్టర్‌లో పైపులు పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

రెడ్డిపేటలోనే సొసైటీని ఏర్పాటు చేయాలి

- షబ్బీర్ అలీకి ఇరు గ్రామాల రైతుల వినతి

నవతెలంగాణ-రామారెడ్డి

రైతుల సౌలభ్యం కోసం నూతన సొసైటీని రెడ్డిపేటలోనే ఏర్పాటు చేయాలని మద్దికుంట, రెడ్డిపేటతో పాటు పలు తాండాల రైతులు ప్రభుత్వ ముఖ్య సలహాదారు షబ్బీర్ అలీకి హైదరాబాద్‌లో గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. నూతన సొసైటీల ఏర్పాటులో భాగంగా అన్నారం గ్రామంలో సొసైటీ ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలవడంతో, ఆయా గ్రామాల రైతులు వీడీసీల ఆధ్వర్యంలో తరలివెళ్లారు. రెడ్డిపేట గ్రామ పరిసరాల్లో రెడ్డిపేట్, మద్దికుంట గ్రామాలకు చెందిన 0.30 గుంటల భూమి సొసైటీ నిర్మాణానికి అందుబాటులో ఉందని, రెడ్డిపేట గ్రామం మద్దికుంట, అన్నారంతో పాటు పలు తాండాలకు మధ్యలో ఉండటం వలన, రైతులందరికీ సౌలభ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. వినతిపత్రాన్ని అందజేసిన వారిలో జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్దికుంట నర్సగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి నాయక్, బీసీ సెల్ అధ్యక్షులు బండి ప్రవీణ్, వీడీసీ అధ్యక్షు ఓరగంటి నారాయణ, లక్కాకుల నర్సింలు, దుంపల బాలరాజు, పెండ్యాల నర్సారెడ్డి, కిష్టరెడ్డి, సలావత్ ప్రకాష్, కుమ్మరి శంకర్, నాయిని నర్సింలు, లచ్చిరాం, రాజు నాయక్, హైమద్, తదితరులు పాల్గొన్నారు.

11న గొర్రెపాటి మాధవరావు సంస్మరణ సభ

నవతెలంగాణ-బోధన్‌టౌన్

మానవ హక్కుల వేదిక పూర్వ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది, పీడిత ప్రజల పక్షపాతి గొర్రెపాటి మాధవరావు సంస్మరణ సభను జయప్రదం చేయాలని మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు గడ్డం గంగులు అన్నారు. జనవరి 11న నిజామాబాద్ కేంద్రంలోని ఎల్లమ్మ గుట్టలో నిర్వహించే సంస్మరణ సభ పోస్టర్లను గురువారం బోధన్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఆవిష్కరించి మాట్లాడారు. నాలుగు దశాబ్దాలుగా నిజామాబాద్ జిల్లాలో హక్కుల కోసం నిరంతరం ఆయన కృషి చేశారని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచి ప్రగతిశీల ఆలోచనలు కలిగి పేద ప్రజల పక్షపాతిగా నిరంతరం కొనసాగారని గుర్తు చేశారు. అనేక పోలీసు తప్పుడు కేసులపై న్యాయ పోరాటం చేసి గెలిచి దేశంలోనే పేరుగాంచారని కొనియాడారు. జిల్లాలో సీనియర్ న్యాయవాదిగా ఉంటూ.. ఉద్యమ కేసులపై కొట్లాడి ఉద్యమకారులకు అండగా నిలిచారని తెలిపారు. డిసెంబర్ 28న ఆయన మరణించారని ఆయన మరణం హక్కుల కార్యకర్తలకు ప్రగతిశీల శక్తులకు ముఖ్యంగా న్యాయవాదులకు తీరని లోటు అని అన్నారు. ఆయన స్ఫూర్తితో హక్కుల రక్షణకై ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు శ్రీనివాస్, పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షులు ఆర్.గౌతమ్ కుమార్, జిల్లా నాయకులు సాయినాథ్, నాయకులు ప్రకాష్, రవి, రాజు, ప్రతాప్, సుధాకర్, స్వప్న, శ్రీలత, జమున, ప్రణవి, కీర్తన తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన సోయా కొనుగోళ్లు

- అయోమయంలో రైతులు

నవతెలంగాణ-మద్నూర్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సోయా పంటను మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో మద్నూర్ సింగిల్‌విండో ద్వారా మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనుగోలు చేపడుతున్న విషయం తెలిసిందే. అయితే కొనుగోళ్లను ఈనెల 7న నిలిపివేశారు. నిలిచిపోయిన సోయా పంట కొనుగోళ్ల మూలంగా మార్కెట్ యార్డులో దాదాపు రైతుల అంచనాల ప్రకారం 5 వేల నుంచి పదివేల క్వింటాళ్ల వరకు పంట అమ్మటానికి నిలువలున్నాయి. తూకం వేయకుండా కొనుగోల్లు నిలిచిపోవడంతో సోయా పంట రైతులు అయోమయంలో పడ్డారు. తీసుకువచ్చిన పంట కాపల కోసం మార్కెట్ యార్డులోనే రైతులు మాకం వేయవలసిన దుస్థితి నెలకొంది. తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది రైతులు మద్దతు ధర కేంద్రంలో వ్యాపారుల మాలే కొనుగోలు చేస్తూ తూకం చేశారంటూ బుధవారం పలువురు రైతులు మండల తహసీల్దార్ ఎండి ముజీబ్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. వెంటనే కొనుగోళ్లను ప్రారంభించాలని రైతులు కోరుతున్నారు.


మార్కెట్‌లో సోయా

కౌలాస్‌నాలా ప్రాజెక్టును సందర్శించిన ఇరిగేషన్ ఎస్ఈ

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని మధ్య తరహా ప్రాజెక్టు అయిన కౌలాస్‌నాలా ప్రాజెక్టును కామారెడ్డి జిల్లా నీటి పారుదల శాఖ ఎస్ఈ, ఇరిగేషన్ అధికారులు గురువారం స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు మాట్లాడుతూ.. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ఆదేశాల మేరకు మండలంలోని కౌలాస్‌నాలా ప్రాజెక్టు కాలువల పరిస్థితిని, అంచనా వేయాలని శిథిలమైన కాలువల మరమ్మతుల కోసం అంచనాలు వేసి ప్రభుత్వానికి నివేదికను పంపాలని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా అధికారులు కౌలాస్‌నాలా కాలువల మరమ్మతులు చేయడానికి ప్రత్యేకంగా నివేదికలను తయారుచేసి సంబంధిత శాఖ అధికారులకు అందించినట్టు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.


ప్రాజెక్టును సందర్శిస్తున్న అధికారులు

రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- సబ్ కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-బోధన్ టౌన్

ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ బోధన్ నియోజకవర్గ నాయకులు, మాజీ ఎంఎల్ఏ షకీల్ సతీమణి అయేషా ఫాతిమా ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. గురువారం పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్, డీసీసీబీ డైరెక్టర్ గిర్దావార్ గంగారెడ్డితో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్రగా వెళ్లి.. బోధన్ సబ్ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు కూర్చొని అధికార పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండలాధ్యక్షులు దేరడి శ్రీరామ్, నరసన్న, భూమరెడ్డి, సంజీవ్ కుమార్, నరసింగరావు, ఎంపీపీ శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్‌పర్సన్ విర్ దేశాయ్, బెంజర్ గంగారాం, ఆశ్వక్, సీనియర్ నాయకులు రజాక్, రవికిరణ్, సర్పంచ్‌లు ఆకుల శ్రీనివాస్, రవిగౌడ్, నాయకులు నక్క లింగారెడ్డి, రవిశంకర్‌గౌడ్, శంకర్‌గౌడ్, అప్లూరి నరేష్ కుమార్, ప్రవీణ్ జాదవ్, ముబిన్‌ఖాన్, అఖిల్, నాయకులు, వార్డు ఇంచార్జీలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

వ్యవసాయ క్షేత్ర పర్యటనలో విద్యార్థులు



వరి నారు తీస్తున్న విద్యార్థులు

నవతెలంగాణ-మోర్తాడ్

మండలంలోని పాలెం పాఠశాలకు చెందిన ఆరు, ఏడో తరగతి విద్యార్థులు వ్యవసాయ క్షేత్ర పర్యటన గురువారం చేశారు. క్షేత్ర పర్యటనలో భాగంగా విద్యార్థులను వ్యవసాయ పనులపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులతో వరి నాట్లు వేయించారు. వ్యవసాయ సాగుపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి విద్యార్థులను ఈ క్షేత్ర పర్యటన చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరిమళ రాణి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విలాస్, లత, లహరిక ఉన్నారు.

అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర మదర్ థెరిస్సా హైస్కూల్లో గురువారం సంక్రాంతి పర్వదిన సంబరాలు అంబరాన్ని తాకేలా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు పతంగులను తయారుచేసి ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణంలో విద్యార్థినులు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను తెలిపే విధంగా అందంగా తమ ప్రతిభతో ముగ్గులను వేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులను అందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కె రామలక్ష్మి, హెడ్ మాస్టారు లు సుబ్బారెడ్డి, నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డిని సన్మానించిన మానాల



చైర్మన్‌ను సన్మానిస్తున్న మానాల మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పర్యటనలో భాగంగా కలెక్టర్ కార్యాలయానికి వచ్చిన వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డికి గురువారం రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి స్వాగతం పలికి సన్మానించారు. వ్యవసాయ కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి, భవనీ రెడ్డి, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, గడుగు గంగాధర్ తదితరులు వ్యవసాయ కమిషన్ చైర్మన్‌ను సన్మానించారు. వీరితో పాటు రాష్ట్ర వితనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెం నర్సయ్య,జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు వేణు రాజ్,వేల్పూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సారెడ్డి, జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భూమా రెడ్డి, ఎన్ఎస్‌యుఐ నాయకులు శివ,చింటూ తదితరులు పాల్గొన్నారు.

గొర్రెపాటి మాధవరావు సంస్మరణ సభను జయప్రదం చేయండి

- మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి



సభ పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న నాయకులు

నవతెలంగాణ-మాక్లూర్

జంపాల చంద్రశేఖర ప్రసాద్ మెమోరియల్ ట్రస్ట్, మానవ హక్కుల వేదిక మాజీ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది గొర్రెపాటి మాధవరావు సంస్మరణ సభ జనవరి 11న ఎల్లమ్మగుట్టలో మాధవరావు ఇంటివద్ద సంస్మరణ సభను నిర్వహించడం జరుగుతుందని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని బోర్గాం (కె) గ్రామంలో గొర్రెపాటి మాధవరావు సంస్మరణ సభ పోస్టర్ ఆవిష్కరణ చేశార. మాధవరావు జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ ట్రస్టు మేనేజింగ్ నిర్వహణలో మాధవరావు కృషి ఎంతో గొప్పనైనదని తెలిపారు. కావున జనవరి 11న జరిగే గొర్రెపాటి మాధవరావు సంస్మరణ సభను ప్రజలు, మేధావులు, విద్యార్థి, యువకులు, అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయగలరని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో పార్టీ మండల నాయకులు తడకల కృష్ణ గౌడ్, రాపాని గంగాధర్, సిర్రామ్ శంకర్, శ్రీనివాస్ రెడ్డి, ప్రగతిశీల మహిళా సంఘం నిజామాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి దేశెట్టి రాధా, డివిజన్ నాయకురాలు సరోజన, చిన్నారి తడకల నయ , తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ కల్తీ కల్లు అమ్మకందారులపై చర్యలు తీసుకోవాలి

- సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టియూ డిమాండ్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ కల్లులో నిషేధిత అల్ఫాజోలం, డైజోఫాం, క్లోరో ఫాం లాంటి రసాయనాలు కలిపి కృత్రిమ కల్తీ కల్లు తయారు చేస్తు ప్రజల ప్రాణాలను బలి పెడుతున్న కల్తీ కల్లు కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అసిస్టెంట్ డైరెక్టర్ డ్రగ్స్ కంట్రోలర్‌క సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు, ఐఎఫ్‌టీయూ నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఐఎఫ్టీయు జిల్లా అధ్యక్షుడు పుట్ట వరదయ్య మాట్లాడుతూ నగరంలోని కల్లు దుకాణాల్లో ఈత, తాటి చెట్ల నుంచి వచ్చే స్వచ్ఛమైన కల్లు ఒక్క శాతం కూడా లేదని కృత్రిమంగా రసాయనాలతో తయారు చేసిన కల్తీ కల్లు మాత్రమే అమ్ముతున్నారని విమర్శించారు. ఆ కల్లు తాగిన ప్రజలు మానసిక రోగులుగా తయారు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్లు తాగక పోతే ప్రాణాలు పోతున్న పరిస్థితి ఉందని, కృత్రిమ కల్తీ కల్లు తయారు చేసి ప్రజల ప్రాణాలు హరిస్తున్న కల్తీ కల్లు అమ్మకం దారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. కార్యక్రమంలో ఐఎఫ్టీయు జిల్లా ఉపాధ్యక్షుడు శివ రాజు, పార్టీ నాయకుడు సురేష్, ఏఐకేఎంసి జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డు గంగాధర్, తదితరులు ఉన్నారు.

సమసమాజ స్థాపన కోసం కృషి చేద్దాం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

సమసమాజ స్థాపన కోసం కృషి చేద్దాం అని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ అన్నారు. సిపిఐ నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో కేఆర్ విజ్జు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ.. ఈనెల 7న అఖిలభారత దళిత హక్కుల ఉద్యమం (ఏఐడి ఆర్ఎం) రెండవ జాతీయ మహాసభలు హైదరాబాదులో జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలో పాల్గొన్న కేరళ కామ్రేడ్ కె.ఆర్ విజ్జు గుండెపోటుతో మృతి చెందారన్నారు. కెఆర్ విజ్జు కేరళ రాష్ట్రంలో ఆర్టీసీ కండక్టర్‌గా ఉంటూ ఏఐటియుసి ట్రేడ్ యూనియన్ కేరళ రాష్ట్ర నాయకుడిగా, కేరళ రాష్ట్రంలో అనగారిన వర్గాల కోసం దళిత సంఘం నాయకుడుగా ఉంటూ అనేక సేవలు చేయడం చేశారన్నారు. ఆయన కోరుకున్నా సమసమాజం కోసం అందరం కృషి చేద్దామని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు వై.ఓమయ్య, కమలాపురం. రాజయ్య, నాయకులు సక్కి సురేష్, అజీజ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

బోర్డు నిబంధనల ప్రకారం ఫైళ్ల నిర్వహణ జరగాలి

- జిల్లా ఇంటర్ విద్యాధికారి



కళాశాల తరగతి గదులను పరిశీలిస్తున్న విద్యాధికారి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

వాణి వొకేషనల్ జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ జిల్లా ఇంటర్ విద్య అధికారి ఇంటర్ బోర్డు రూపొందించిన నియమ నిబంధనల ప్రకారం ఫైళ్ళ నిర్వహణ కళాశాల నిర్వహణ జరగాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ ఆదేశించారు. నిజామాబాద్ పట్టణంలోని వాణి వొకేషనల్ ప్రైవేటు జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమాలపూడి రవికుమార్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని తరగతి గదులను పరిసరాలను పరిశీలించారు. కళాశాల కార్యాలయం సిబ్బంది కళాశాల యాజమాన్యంతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు కార్యాలయ రిజిస్టర్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలు దొర్లకుండా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా ప్రతి అంశంపై శ్రద్ధ వహించాలని అన్నారు. విద్యార్థుల డేటాను సరిచేసుకునేందుకు సబ్జెక్టులు మార్చుకునేందుకు, ఫోటో సంతకం తప్పిదం సరిదిద్దుకోవడానికి ఇంటర్ బోర్డు మరో అవకాశం ఇచ్చిందని, డేటాను సారి చేసి కంప్యూటర్లలో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు. ప్రయోగ పరీక్షలకు సంబంధించి అన్ని పరికరాలను, కంప్యూటర్ల ను సిద్ధంచేయాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరుపై దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు నిబంధనలను అతిక్రమించిన ఏ కళాశాలపై అయిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ హెచ్చరించారు. కళాశాల ఆవరణ తో పాటు, తరగతి గదులను, ప్రయోగశాలలను, కనీసం అవసరాల కల్పనపై పర్యవేక్షణ చేశారు. నియమ నిబంధనల ప్రకారం ఫైళ్ళ నిర్వహణ, పాలనాపరమైన అనుమతులు, పరీక్ష ఫీజుల వసూలు, ఇతర అన్ని రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. సమావేశంలో ప్రిన్సిపల్, సిబ్బంది, అధ్యాపకులు హాజరయ్యారు.

మోడీ రైతాంగానికి ఇచ్చిన హామీ ప్రకారం

ఎంఎస్‌పి గ్యారంటీ చట్టం అమలు చేయాలి

- ఢిల్లీ సరిహద్దుల్లో పోరాడుతున్న రైతుల డిమాండ్స్‌ను నెరవేర్చాలి : ఏఐయుకేఎస్



మాట్లాడుతున్న ఏఐయుకేఎస్ నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

మోడీ రైతాంగానికి ఇచ్చిన హామీ ప్రకారం ఎంఎస్‌పి గ్యారంటీ చట్టం అమలు చేయాలని, ఢిల్లీ సరి హద్దుల్లో పోరాడుతున్న రైతుల డిమాండ్స్‌ను నెరవేర్చాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) రాష్ట్ర ప్రధానకార్యదర్శి వి.ప్రభాకర్ డిమాండ్ చేశారు. గురువారం రైతాంగ సమస్యల పరిస్కారం కోసం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్‌కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం ఢిల్లీలో సుదీర్ఘంగా పోరాడిన రైతాంగ పోరాటానికి దిగొచ్చి రైతుల సమస్యలు ముఖ్యంగా ఎంఎస్పీకి చట్టబద్ధత విషయం రాతపూర్వకంగా హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. రైతుల సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి అమలులో విఫలమైందన్నారు. కావాలనే రైతాంగాన్ని ప్రైవేట్‌పరం చేయడానికి, కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడానికి కుట్ర చేసిందని అన్నారు. ప్రైవేటు వ్యాపారులు దేశవ్యాప్తంగా రైతాంగాన్ని దోచుకుతింటున్న కేంద్రం చోద్యం చూస్తుంది తప్ప పట్టించుకోవడం లేదన్నారు.

పెద్ద పెద్ద కోటీశ్వరులకు కోట్ల కొద్ది రుణాలు మాఫీ చేస్తూ రైతుల రుణమాఫీ మాత్రం చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను విస్మరిస్తుందన్నారు. రైతు భరోసాను ఇంకా అందించడం లేదు అన్నారు. జిల్లాలో షుగర్ కర్మాగారం మూతపడి ఏళ్ళ గడుస్తున్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. రైతులంతా సమస్యలతో రోజురోజుకు మారే ప్రమాదం పెరుగుతుందని, ఇలానే ఉంటే వ్యవసాయ రంగమై కనుమరుగయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలో నెలకొన్న రైతాంగ సమస్యలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐకే ఎంసి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పి. రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. గంగాధర్, అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి బీ. దేవారం, గుమ్ముల. గంగాధర్, సారా. సురేష్, ఆర్. రమేష్, జి. కిషన్, పుట్టి. నాగన్న, పి. రాజేశ్వర్, ఎస్ కే.నశీర్, బీ.బాబన్న, ఆర్. దామోదర్, యు. రాజన్న, ఆకుల గంగారాం, బి మల్లన్న, అనిస్, బీ. కిషన్, కే.ఆశీష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వమే పసుపు, ఎర్రజొన్నలను కొనుగోలు చేయాలి

- ఏఐయూకేఎస్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ


దళారుల నుండి రైతులను కాపాడి ప్రభుత్వమే పసుపు, ఎర్రజొన్నలను కొనుగోలు చేయాలని, పసుపు కొనుగోలు దారుల సిండికేట్‌ను రద్దుచేసి రైతాంగాన్ని ఆదుకోవాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయుకేఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ప్రభాకర్ డిమాండ్ చేశారు. గురువారం నిజామాబాద్‌లో రైతాంగ సమస్యలపై సమీక్షించడంకోసం వచ్చిన వ్యవసాయ కమిషన్ చైర్మన్ ఎం.కోదండ రెడ్డి కి అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయుకేఎస్) ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ.. సిండికేట్‌గా మారి పంటల ధరలు పెరగకుండా పుట్టలకు పూనుకుంటున్నారని, జిల్లాలో ఉన్న ప్రభుత్వ మార్కెట్ కమిటీ దీనిపై దృష్టి సారించకపోవడం సిగ్గుచేటని అన్నారు. వ్యాపారులు సిండికేట్‌గా మారి బహిరంగంగా రైతాంగానికి నష్టం చేస్తుంటే జిల్లాలో ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, పాలకవర్గాలు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఇతర మార్కెట్లలో ఒకరకమైన మార్కెట్ ధరలు ఉంటే నిజాంబాద్ వ్యవసాయ మార్కెట్లో మరొక రకమైన ధరలు ఉండడం చూస్తే మార్కెట్ కమిటీ మాయజాలం స్పష్టమవుతుందన్నార. సిండికేట్ వ్యాపారులు పసువ, ఎర్రజొన్నల ధరలు పెరగకుండా వ్యవహరిస్తుంటే వ్యవసాయ అధికారులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఎర్ర జొన్న, పసుపు పంటలు జిల్లాలో ముఖ్యమైనవని, ఈరైతులను విస్మరిస్తే రెండు పంటలు కూడా కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. పసుపు పంట ఎర్రజొన్న రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డిని కోరారు. కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం(ఏఐయుకేఎస్) రాష్ట్ర సహాయ కార్యదర్శి బీ. దేవారం, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సారా సురేష్, గుమ్ముల గంగాధర్, ఉపాధ్యక్షులు పుట్టి. నాగన్న, ఆకుల. గంగారాం, సహాయ కార్యదర్శులు బీ. బాబన్న, రాజన్న, జిల్లా నాయకులు కె శంకర్, బి. మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎన్సిఎస్‌ఎఫ్ సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపించి నడిపించండి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్‌సిఎస్ఎఫ్ సారంగాపూర్ చక్కెర ఫ్యాక్టరీని తెరిపిస్తామని ఈ ప్రాంత రైతులకు మాట ఇచ్చిందని, నాలుగు శాస నసభ నియోజకవర్గంలోని 70 గ్రామాల ప్రాంత రైతులు చెరుకు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని, ప్రభుత్వం వెంటనే చెక్కెర ఫ్యాక్టరిని తెరిపించి దాన్ని బెల్లం కేంద్రంగా మార్చి ప్రభుత్వమే నడపాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య, చెరుకు ఉత్పత్తి దారుల సంఘం నాయకులు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డికి వినతి పత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కోదండరెడ్డితో ఆకుల పాపయ్య మాట్లాడుతూ చెరుకు పంట ఈ ప్రాంత రైతులకు అలవాటు ఉందని, పంట మార్పిడిలో భాగంగా పూర్తిగ వరి మీదనే ఆధారపడకుండా ఆరుతడి పంటల వైపు వెళ్లేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం ముందు ఇచ్చిన మాట ప్రకారం వెంటనే తెరిపిస్తే మూడువేల ఎకరాల్లో రైతులు చెరుకు పండించేందుకు సిద్ధంగా ఉన్నారని పాపయ్య అన్నారు. ప్రభుత్వం చెరుకు ఫ్యాక్టరీలను తెరిపించేందుకు వేసిన సబ్ కమిటీ ఈ ప్రాంతాన్ని పరిశీలించిందని, ఆ సబ్ కమిటీ చైర్మన్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఫ్యాక్టరీ తెరిపిస్తామని ఈ ప్రాంత రైతులకు హామీ కూడా ఇచ్చి ఉన్నారని వారు గుర్తు చేశారు. వరి కన్నా చెరుకులో అదనపు గిట్టుబాటు కలుగుతుందని వారు అన్నారు. దేశంలో బెల్లానికి మంచి డిమాండ్ ఉన్నందున ఈ ఫ్యాక్టరీని బెల్లం కేంద్రంగా మార్చి ప్రభుత్వమే నడపాలని బెల్లంపై 18 శాతం జీఎస్టీ కూడా ఉండన్నందున రైతుకు మంచి లాభం జరుగుతుందని అన్నారు. సారంగాపూర్ గ్రామంలో పశుగణాభివద్ధి శాఖకు 30 ఎకరాల భూమి ఉందని, ఇక్కడ కత్రిమ సీమన్ మేలైన దున్నల ద్వారా ఉత్పత్తి చేస్తున్నారని లక్షలాది పాడి పశువులు గొర్రె మేకలు ఉన్నాయని వారు అన్నారు. ఈ ప్రాంత భూమిని గత పాలకులు వివిధ శాఖల పేరున కొట్టేయాలని చూస్తే ఈ ప్రాంత రైతులు హైకోర్టుకు వెళ్లి అడ్డుకున్నారని వారు అన్నారు. ఈ సంస్థకు ఉన్న భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడి ఈ జిల్లా పశుగణ అభివద్ధికి, జిల్లా అభివద్ధి కొరకు వెటర్నరీ కళాశాల ఏర్పాటు చేయాలని వారు అన్నారు. కార్యక్రమంలో చెరుకు ఉత్పత్తి దారుల సంఘం నాయకులు ఆర్. పద్మిరాజ్ ఏఐకే ఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పుర్ భూమయ్య రైతు నాయకులు కొట్టే గంగాధర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని తనకుర్తి గ్రామంలో మాజీ విండో చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూర్యరెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. పేద ప్రజల సంక్షేమం కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గొర్రెపాటి మాధవరావు సంస్మరణ సభ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆర్మూర్

మానవ హక్కుల వేదిక మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ సీనియర్ న్యాయవాది గొర్రెపాటి మాధవరావు సంస్మరణ సభ వాల్ పోస్టర్‌ను గురువారం మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టియు), అరుణోదయ సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయు జిల్లా ఉపాధ్యక్షులు బి.సూర్య శివాజీ, అరుణోదయ జిల్లా అధ్యక్షులు వి.సూరిబాబు మాట్లాడుతూ.. భారత కార్మిక సంఘాల సమాఖ్యకు న్యాయ సలహాదారుడుగా ఉంటూ శ్రామికుల పక్షాన అనేక పోరాటాలకు, వేతన ఒప్పందాలకు మార్గదర్శకత్వం చేశారని, శ్రామికుల కేసులను కోర్టులో ఉచితంగా వాదించారని తెలిపారు.

కార్మికుల రక్షణ కోసం, వారి వేతన పెంపుదల కోసం కార్మికుల పక్షాన నిలిచారని. న్యాయవాదిగానే కాకుండా ప్రజల పక్షపాతిగా ఉంటూ అనేక సామాజిక సమస్యలపై రచనలు చేశారని, ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల ప్రాథమిక హక్కుల్ని తీసి వేసే విషయం గురించి బుక్ రాసాడు, కరపత్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేశారని అన్నారు. గొర్రెపాటి మాధవరావు మరణం శ్రామిక వర్గానికి తీరనిలోటు అని వారి ఆశయ సాధనకు అంకితం అవ్వడమే వారికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. నేడు నగరంలో ఎల్లమ్మ గుట్టలో జరిగే మాధవరావు గారి సంస్మరణ సభను విజయవంతం చేయాలని ప్రజానీకానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు వర్ధ రెడ్డి, అబ్దుల్, ప్రిన్స్, వాజీద్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్‌ను సందర్శించిన కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్‌లోగల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్‌ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్‌లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను పరిశీలించారు. అవసరమైన చోట కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ మరమ్మతు పనులను పక్కాగా జరిపించాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతతో పనులను నిర్దిష్ట గడువులోపు పూర్తి చేయించాలని పంచాయతీరాజ్ ఈఈ శంకర్ కు సూచించారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

కార్మికుల హక్కుల కోసం మాధవరావు స్ఫూర్తితో ఉద్యమిద్దాం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు ముఖ్యంగా హమాలీలు, చాటా వర్కర్స్, గంప, హమాలీలు, బీడీ కార్మికులు తదితరుల హక్కుల కోసం పోరాడిన యోధుడని కామ్రేడ్ గొర్రెపాటి మాధవరావును వక్తలు గుర్తు చేసుకున్నారు. హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక శ్రద్ధానంద్ గంజిలో కామ్రేడ్ మాధవరావు సంస్మరణ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ గొర్రెపాటి మాధవరావు తన జీవితాంతం పేదబడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్నారని తెలిపారు. అదేవిధంగా అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులైన హమాలీలు, గంప హమాలీలు, బీడీ కార్మికులు, దినసరి కూలీలు, ఇంటి పనిచేసే కార్మికులు తదితరుల సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు నిర్మించారని, వాటికి అండగా ఉన్నారని తెలియజేశారు. కార్మిక సంఘాల నాయకులపై అకారణంగా పోలీసులు, ప్రభుత్వాలు దాడులు చేసిన సందర్భాల్లో, అక్రమ కేసులు బనాయించిన సందర్భాల్లో వారి పక్షాన ఉచితంగా పోరాడి కార్మిక నాయకులను బయటికి తీసుకొచ్చేవారని చెప్పారు. తెలంగాణ సాధన కోసం జరిగిన ఉద్యమంలో ఉద్యమకారులపై ప్రభుత్వాలు బనాయించిన తప్పుడు కేసులను ఉచితంగా వాదించారని, అనేకమంది నాయకులను జైలు పాలు కాకుండా అడ్డుకున్నారని తెలియజేశారు. మరణానంతరం తన పార్థివ దేహాన్ని, కండ్లలను దానం చేసి ఆదర్శంగా నిలిచారని కామ్రేడ్ గొర్రెపాటి మాధవరావును కీర్తించారు. వారిని స్మరించుకోవడానికి ఈ నెల 11న స్థానిక ఎల్లమ్మ గుట్టలో జరిగే మాధవరావు సంస్మరణ సభకు వేలాదిగా కార్మికులు తరలిరావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

సాఫ్ట్‌బాల్ పోటీలో కాంస్య పతకం సాధించిన నిత్యశ్రీ



నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఈ నెల 5 నుంచి 9 వరకు ఛత్రపతి శివాజీ మహారాజ్ స్టేడియం జల్గావ్, మహారాష్ట్రలో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ జాతీయ సాఫ్ట్ బాల్ అండర్-17 పోటీలలో జడ్పీహెచ్ఎస్ తొర్లికొండ పాఠశాల విద్యార్థిని సాంబార్ నిత్యశ్రీ రాష్ట్ర జట్టు తరపున పాల్గొని జట్టు విజయంలో కీలక పాత్ర పోషించి కాంస్య పతకాన్ని అందుకున్నట్టు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా నిత్యశ్రీని, కోచ్ ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగా మోహన్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి, తొర్లికొండ గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

బాశెట్టి మృణాళినికి దుబాయ్‌లో తెలుగు అసోసియేషన్ ఆహ్వానం

- సంక్రాంతి సంబరాల్లో పాల్గొననున్న నాట్య గురువు

నవతెలంగాణ-ఆర్మూర్

దుబాయ్‌లో తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే సంక్రాంతి సంబరంలో నటరాజ నృత్యానికేతన్ గురువు డాక్టర్ బాశెట్టి మృణాళిని విశిష్ట అతిథిగా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆహ్వానించారు. 11న డాక్టర్ బాశెట్టి మృణాళిని దుబాయ్ బయలుదేరుతున్నట్టు నటరాజు నిత్య నికేతన్ వ్యవస్థాపకులు మాడవేగడి నారాయణ గురువారం తెలిపారు. దుబాయ్‌కి ఆహ్వానం రావడం పట్ల సన్నిహితులు, కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తపరిచారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలంలోని తడపాకల్ గ్రామానికి చెందిన ఉత్కం నర్సాగౌడ్ ఇటీవలే ఆసుపత్రిలో చికిత్స పొంది, సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి సహకారంతో 23 వేల రూపాయలు మంజూరు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గురువారం చెక్కును భాధితుడికి అందజేశారు. సందర్భంగా బాధితుడు సునీల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఏర్గట్ల

కమ్మర్‌పెల్లి పసుపు పరిశోధన కేంద్రం వద్ద ఏర్గట్లకు చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమీషన్ చైర్మన్ ఎం.కోదండ రెడ్డిని కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం తమ ప్రాంతంలో రైతాంగం ఎదుర్కొంటున్న పలు సమస్యలపై, వాటి పరిష్కారాల గురించి చర్చించినట్లు ఏర్గట్ల మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. రైతాంగ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు సోమ దేవరెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్, కమ్మర్ పెల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొరిపెల్లి లింగారెడ్డి, నాయకులు ముస్కు మోహన్ రెడ్డి, గడ్డం జీవన్, బద్దం లింగారెడ్డి, దండెవోయిన సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలను సందర్శించిన ఎంపీడీవో

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానిన ఎంపీడీవో చింత రాజా శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో రికార్డులను పరిశీలించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థినిలతో ముచ్చటించారు. పదవ తరగతి విద్యార్థినీలతో మాట్లాడిన ఆయన ఇప్పటివరకు పూర్తయిన పాఠ్యాంశాలను గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో వంట గదిని సందర్శించి ఆయన విద్యార్థినిల కోసం వండి సిద్ధం చేసిన ఆహార పదార్థాలను పరిశీలించారు. పాఠశాలలో మరుగుదొడ్లు మూత్రశాలలను ఆయన పరిశీలించారు. విద్యార్థినుల వేడి నీళ్ల కోసం ఏర్పాటు చేసిన సోలార్ సిస్టంను పరిశీలించారు. పాఠశాలలో ఉన్న సమస్యలను ప్రత్యేక అధికారిని గంగమణి అడిగి తెలుసుకున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కామారెడ్డి
శుక్రవారం | జనవరి 10, 2025 | www.navatelangana.com

గ్రామీణ ప్రాంత ప్రజలకు విస్తృత సేవలు అందించాలి

- మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి



నవతెలంగాణ-పిట్లం

గ్రామీణ ప్రాంత ప్రజలకు విస్తృత సేవలు అందించాలని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారెడ్డి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బాన్సువాడ మెయిన్ రోడ్‌లో కంబాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీర్ సంఘప్పాదేశాయి తనయులు ఓం ప్రకాష్ దేశాయ్ ఆధ్వర్యంలో వెలిసిన కీర్తన ఫైన్ సెర్విని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు జాంబిగే హన్మాండ్లుతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో కంబాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు (చిన్న నాన్న) రమేష్ దేశాయ్, మోహన్‌రెడ్డి, చింతల సాయిరెడ్డి, పద్మనాభరెడ్డి, దయానంద్, శివ తదితరులు పాల్గొన్నారు.

నిజాలను నిర్భయంగా రాసేపత్రిక నవతెలంగాణ



నవతెలంగాణ-గాంధారి

నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల మన్ననలు పొందిన పత్రిక నవతెలంగాణ పత్రిక అని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారి పరమేష్ అన్నారు. పేదల పత్రికగా నవతెలంగాణ పనిచేస్తుందని, నిజాలను నిర్భయంగా రాసే పత్రిక నవ తెలంగాణ అని ఆయన తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నవతెలంగాణ 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు తూర్పు రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకు లక్ష్మణ్, జర్నలిస్ట్ ఛీమల్‌వార్ శ్రీనివాస్, ఏఎంసి డైరెక్టర్ సంఘని బాబా, నాయకులు లైన్ రమేష్, బిస గణేష్, గడ శంకర్, దొల్ల సాయిలు, చిరుకూరి రవి తదితరులు పాల్గొన్నారు.



లింగంపేట్: కోమట్ పల్లిలో మాట్లాడుతున్న కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు



గాంధారి: మాట్లాడుతున్న మండల అధ్యక్షులు రాజు



గాంధారి: మాట్లాడుతున్న మండల అధ్యక్షులు మోహన్‌నాయక్

కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి

- పలు గ్రామాల్లో సమావేశాలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

లింగంపేట్ : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని మండల సమన్వయ కమిటీ మండల కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు గ్రామస్థాయి కార్యకర్తలకు సూచిం చారు. గురువారం మండలంలోని ముస్తాపూర్, ఎల్లారం, పర్మల్ల, భవానిపేట్, మంబోజిపేట్, కోమటిపల్లి, సూరాయ పల్లి, కొండాపూర్ ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేషన్ సభ్యులు ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల కోఆర్డినేషన్ సమన్వయ కమిటీ సభ్యులు గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలను గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శులను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ పార్టీ కొరకు కష్టపడి పనిచేయాలని వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ప్రతి కార్యకర్త విభేదాలు లేకుండా విభేదాలు పక్కన పెట్టి రానున్న స్థానిక సంస్థగా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలపరిచిన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి ఎమ్మెల్యేకు కనుక ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు బుర్ర నారాగౌడ్, మండల కోఆర్డినేషన్ సభ్యులు మనగిరి నాగరాజు, సంద బాలయ్య, సాయికుమార్, రాష్ట్ర మైనార్టీ కాంగ్రెస్ నాయకులు రఫీకొద్దీన్, శ్రీనివాస్‌గౌడ్, అట్టెం శ్రీనివాస్, సిద్ధ రాములు, డైరెక్టర్లు పోలసింగ్ గోపాల్, నాగయ్య, అంజయ్య, ఆయా గ్రామాల, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులున్నారు.

స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి

గాంధారి : స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు తూర్పు రాజు తెలిపారు. గురువారం మండలంలోని వంద్రికల్ గ్రామంలో గడపగడపకూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటింటికి వెళ్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మదన్మోహన్ చేసిన అభివృద్ధి గురించి వివరించారు. ఈ సందర్భంగా తూర్పు రాజు మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరాలని, అలాగే చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, డిసిసి సెక్రటరీ లైని రమేష్, కోఆర్డినేటర్ నీళ్ల రవి, ఎఎంసి డైరెక్టర్ సంగని బాబా, మైనారిటీ నాయకులు బషీర్, మండల యూత్ ఉపాధ్యక్షులు జువ్వాడి వినయ్, సోషల్ మీడియా గోవర్ధన్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టండి

గాంధారి : స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మోహన్ నాయక్ అన్నారు. గాంధారి మండలంలోని నేరల్, నేరల్ తండా, చద్మల్, చద్మల్ తండా, బీర్మల్ తండాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మోహన్ నాయక్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారులకు వచ్చిన తర్వాత రైతులకు రుణమాఫీ చేశామని, వరికి రూ.500 బోనస్ ఇచ్చామని, మహిళలకు ఉచిత బస్సు కల్పించామని, ఈ నెల 26 నుంచి రైతు భరోసా డబ్బులు రైతు ఖాతాలో నేరుగా వేస్తున్నామని ఆయన అన్నారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో గాంధారి ఏఎంసి డైరెక్టర్ గైని సాయిలు, బిర్మల్‌తండా మాజీ ఉపసర్పంచ్ సీతారాం నాయక్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి

తాడ్వాయి : స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు జూకంటి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం రాత్రి సంగోజివాడి గ్రామంలో పల్లెనిద్రలో పాల్గొని మాట్లాడారు. వార్డు సభ్యుల నుంచి సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసిల వరకు తాము నిలిపిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని అన్నారు. పార్టీ చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను గడపగడపకూ తీసుకువెళ్లాలని సూచించారు. మద్ది మహేందర్‌రెడ్డి, షౌకత్ అలీ, అంబీర్ శ్యామ్‌రావు, బండారి సంజీవ్, మేకల రాజు, సంతాజిగారి సుధాకర్‌రావు, లక్ష్మణచారి, గైని శివాజీ, రాజేశ్వర్‌రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులుగా నియమించామని సమస్యలుంటే వారికి సూచించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షాదుల్, రాజేందర్, నరేష్, నరసింహులు, రాజేందర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్తున్న విద్యార్థినికి అభినందన

నవతెలంగాణ-కామారెడ్డి

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రికెట్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడానికి వెళున్న విద్యార్థిని ఉపాధ్యాయ బృందం గురువారం అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రవీంద్రరెడ్డి మాట్లాడుతూ.. తిమ్మయ్యగారి సుశీల నారాయణరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బీబీపేటకు చెందిన 10వ తరగతి విద్యార్థిని తుమ్మ రవీందర్ కూతురు తుమ్మ అక్షయ అండర్ 19 బాలికల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రికెట్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడానికి శుక్రవారం సికింద్రాబాద్‌లోని సైనిక్‌పురికి వెళ్తున్న నేపథ్యంలో విద్యార్థిని పాఠశాల పిడి ఆంజనేయులు, విశ్వమోహన్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

పోచారం శ్రీనివాస్‌రెడ్డితో జుక్కల్ ఎమ్మెల్యే భేటీ



పోచారంను కలిసిన జుక్కల్ ఎమ్మెల్యే

నవతెలంగాణ-మద్నూర్

త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, సీనియర్ రాజకీయ నాయకులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డితో గురువారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలు, తాజా రాజకీయ పరిస్థితులపై ఇరువురు చర్చించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లటంపై ఇరువురు నేతలు మంతనాలు సాగించారు. కామారెడ్డి జిల్లాలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తా చాటేలా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. సీనియర్ నాయకులైన పోచారంతో కలిసి వివిధ అంశాలపై చర్చించిన ఆయన ప్రతిపక్ష పార్టీల అసత్య ప్రచారాల్ని తిప్పికొట్టాలన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా కామారెడ్డి జిల్లాలో మెజార్టీ స్థానాలు కాంగ్రెస్ కైవసం చేసుకునేలా ప్రచారం చేయాలన్నారు. ఎన్నికలపై పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులకు దిశానిర్దేశంపై మాట్లాడారు. ఎమ్మెల్యేతో పాటు ఎన్ఆర్ఐ వ్యాపార వేత్త భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

అంగన్వాడీ చిన్నారులకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-బోధన్

సాలూర మండల కేంద్రంలోని ప్రీ స్కూల్ అంగన్వాడీ కేంద్రాల్లో గురువారం సాలూర తహశీల్దార్ శశిభూషణ్ చిన్నారులకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ పిల్లల సౌకర్యార్థం అమలు చేస్తున్న కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని సూచించారు. తప్పనిసరిగా గర్భిణీ, బాలింతలతో పాటు చిన్నారులకు పౌష్టికాహారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ మధుకర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గంగావేణి, అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వేలం పాట వాయిదా

- ఈనెల 28న మరోమారు వేలం

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని జానకంపేట్ శివారులో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా వేలంపాట కార్యక్రమాన్ని నిర్వహించగా.. వ్యాపారస్తులు ఎవరు కూడా రానందున ఈ బహిరంగ వేలాన్ని మళ్లీ ఈ నెల 20న నిర్వహించనున్నట్టు దేవాదాయ శాఖ అధికారి కమల, ఆలయ కమిటీ ఈవో గింజుపల్లి వేణు తెలిపారు.

రైతులకు ఇబ్బంది కలిగించొద్దు

- బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో



నవతెలంగాణ-ఎడపల్లి

రైతులకు ఇబ్బంది కలిగించొద్దని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ధరణి పట్టాపాస్ బుక్కుల కోసం, భూములు కొన్న రైతులకు పట్టాలు, రికార్డుల విషయమై తహసీల్దార్ ధన్వల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ధరణి పట్టాపాస్ బుక్కుల కొరకు దరఖాస్తులు చేసుకున్న రైతులకు సమయ ప్రకారంగా న్యాయం చేయాలని ఆయన సూచించారు. అలాగే ఉన్నత స్థాయి విద్య చదువుకునే యువతీయువకులకు, పాఠశాల విద్యార్థులకు సకాలంలో వారికి కావలసిన ధ్రువీకరణ పత్రాలను కార్యాలయ అధికారులు అందజేయడం పట్ల సబ్ కలెక్టర్ వికాస్ మహితో సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎడపల్లి తహసీల్దార్ ధన్వాల్, డిప్యూటీ తహసీల్దార్ అనూష, కార్యాలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

నవతెలంగాణ-పోతంగల్

మండలంలోని హంగర్గఫారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎజాజ్‌ఖాన్, విలేజ్ ప్రెసిడెంట్ సజ్జాత్, రఫీ, కార్యకర్తలు మన్సూర్, హఫీజ్, ఇషా, ఫసి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంటలు పరిశీలన

నవతెలంగాణ-పోతంగల్

మండలంలోని హెగ్డోలి, టాక్లి, సోంపూర్ గ్రామాలలోని వ్యవసాయ క్షేత్రాలను వ్యవసాయాధికారిణి నిశిత గురువారం సందర్శించి పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు.

12న రక్తదాన శిబిరం

నవతెలంగాణ-తాడ్వాయి

ఈనెల 12న రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు యువ ఫౌండేషన్ నాయకులు గొల్ల నవీన్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. యువజన దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసే ఈ శిబిరానికి దాతలు ముందుకు రావాలని, ఈ శిబిరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

చలో కలెక్టరేట్ తరలిరావాలి

నవతెలంగాణ-తాడ్వాయి

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే చలో కలెక్టరేట్‌కు మండల రైతులు తరలిరావాలని మండల మాజీ ఉపాధ్యక్షులు ముదాం నర్సింలు, సింగిల్ విండో చైర్మన్ నల్లవెల్లి కపిల్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి సంవత్సరం గడిచిపోయినప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని పేర్కొన్నారు. రైతులకు బేషరతుగా పంట రుణమాఫీ చేయాలని కోరారు. మండల కేంద్రం నుంచి పాదయాత్రగా వెళ్లి కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ చిత్రకళల పరీక్షలకు తెలంగాణ గురుకుల విద్యార్థులు

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల బాలుర విద్యాలయం, జూనియర్ కళాశాలకు చెందిన 8, 9 తరగతుల 46 మంది విద్యార్థులు తెలంగాణ ప్రభుత్వం, డైరెక్టరేట్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ వారు నిర్వహించే చిత్రకళలు చిత్రలేఖనం పరీక్షలను రాయనున్నారని ప్రిన్సిపాల్ నంద్యాల గంగ కిషోర్, మాస్టర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ టీచర్ ఎస్.నరహరి ప్రసాద్ తెలిపారు. వర్ణచిత్రాలు, వెలుగు నీడల పెన్సిల్ చిత్రాలు, గ్రాహకశక్తి చిత్రాలు, ప్రకృతి చిత్రాలు, స్టిల్ లైఫ్ పెయింటింగ్, జియోమెట్రికల్ డ్రాయింగ్, డెకరేటివ్ లెటరింగ్, అలంకారిక చిత్రాలు- మొదలగు వర్ణచిత్రాలను 8 పరీక్షా పేపర్లుగా చిత్రించనున్నారని చెప్పారు. ఈ నెల 11 నుంచి 17వ తేదీ వరకు కామారెడ్డి ప్రధాన పట్టణం విద్యానగర్ కాలనీలోగల వాగ్దేవి ఉన్నత పాఠశాల కేంద్రంగా ఈ పరీక్షలు జరుగనున్నాయని చెప్పారు. చిత్రకళా దృశ్యాలను చిత్రించనున్న విద్యార్థులకు ప్రిన్సిపాల్ యన్ గంగాకిషోర్, సహాయ ప్రిన్సిపాల్ సుమన్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట టీచర్ ఎస్.నరహరి ప్రసాద్, ప్రముఖ పద్యకవి, వ్యాఖ్యాత, సంస్కృతోపన్యాసకులు బి.వెంకట్, ఉపాధ్యాయులు రాము, నాగయ్య, ఎ.సంజీవ్, జె.సంజులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.



చిత్రకళల పరీక్ష ఎంపికైన గురుకుల విద్యార్థులు

కౌమార దశపై అవగాహన

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని వజ్జపల్లి పాఠశాలలో విద్యార్థులకు కౌమార దశపై గురువారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణు వర్ధన్‌రెడ్డి, ప్రమోద్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలో కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కార్యకర్తలకు వివరిస్తూ అనంతరం ఇంటింటికి తిరుగుతూ మదన్మోహన్ చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి తిరుగుతూ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ కమిటీ సభ్యులు తాడ్వాయి సంతోష్, ముకుందరావు, సీతాయిపల్లి శ్రీనివాస్, కుమ్మరి రాములు, మేడిపల్లి కిషన్, సయ్యద్ అహ్మద్, గాండ్ల లక్ష్మణ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడ శంకర్, బొమ్మని బాలయ్య, గంగి రామకృష్ణ, ఎండ్రాల గోపాల్, ఈశ్వర్‌గౌడ్, రమేష్ పటేల్, సాయిలు, పెద్దబూరి గంగారాం తదితరులు పాల్గొన్నారు.

జగదాంబ ఆలయంలో చోరీ

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో గల గిరిజన ఆరాధ్య ఆలయమైన శ్రీ జగదాంబ దేవాలయంలో బుధవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఆలయ తలుపులు పగులగొట్టి అమ్మవారిపై ఉన్న మూడున్నర తులాల బంగారంతో పాటు, తులంనర వెండిని అపహరించుకుపోయారని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయమై ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డికి వివరణ కోరగా తమకు ఎలాంటి దరఖాస్తు అందలేదని ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడతామని తెలిపారు.

అంగన్వాడీ కేంద్రం పరిశీలన

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని బోర్గం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో వెంకటేష్ యాదవ్‌ను సందర్శించారు. విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని, ఎత్తు బరువులను కొలిచి వారికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతిరోజు గుడ్డును అందిస్తున్న విషయాన్ని అంగన్వాడీ టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు ఆటపాటలతో అలరిస్తూ విద్యాబోధన చేయాలని అంగన్వాడీ టీచర్‌ను ఆదేశించారు. ఆయన వెంట సూపరింటెండెంట్ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, గ్రామ కార్యదర్శి బి.రాణి, అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాపూర్‌ను సందర్శించిన అయేషా ఫాతిమా

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కళ్యాపూర్ గ్రామాన్ని అయేషా ట్రస్ట్ అధినేత అయేషా ఫాతిమా గురువారం సందర్శించారు. బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పిల్లల ప్రవీణ్ కుటుంబ సభ్యులను కలిసి మాట్లాడారు. నియోజకవర్గంలో ఆయేషా ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆమె ఈ సందర్భంగా పేర్కొన్నారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు



గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-పోతంగల్

కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ వేద హైస్కూలులో గురువారం సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గులు సాంప్రదాయాలకు చిహ్నమని.. భావితరాలకు గుర్తు చేసేలా పాఠశాల విద్యార్థులకు రంగోలి పోటీలను నిర్వహించినట్టు పాఠశాల డైరెక్టర్ తెల్ల రవికుమార్ తెలిపారు. 50 మంది విద్యార్థులు రంగోలి పోటీలలో పాల్గొనగా.. పర్యావరణం పరిరక్షణ, ఆడపిల్లలను సంరక్షించుకోవడం, షీ టీం ఆవశ్యకత, సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేసేలా, వివిధ రకాల ముగ్గులను వేశారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అక్షర, ఉపాధ్యాయ బృందం నిర్మల, రేష్మ, చంద్రకళ, నందిని, షామిలి, హారతి, సంధ్య, రమ్య, శిరీష, శ్రీలత, సంగీత, ప్రవళిక, సునీత, సావిత్రి, సాయి పవన్, సాయిరాం, భీమ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల సూపర్ చెక్ పరిశీలన

నవతెలంగాణ-తాడ్వాయి

ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల సూపర్ చెక్ సర్వే గురువారం చేపట్టినట్లు ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ తెలిపారు. ఇదివరకు పంచాయతీ కార్యదర్శులు నమోదు చేసిన వివరాలు ఏవైనా పొరపాట్లు దొర్లాయా అని కుటుంబ యజమానులను అడిగి తెలుసుకున్నారు. ఈ సర్వేను తాడ్వాయి, చిట్యాల గ్రామాల్లో చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ హనుమన్లు సిబ్బంది తదితరులున్నారు.

1995 మాక్స్ చట్టంపై అవగాహన

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండల కేంద్రంలో గల ఐకెపి కార్యాలయంలో గురువారం డిపిఎం సుధాకర్, ఏపీఎం జగదీష్ 1995 మాక్స్ చట్టంపై గ్రామ సంఘం అసిస్టెంట్లకు అవగాహన కల్పించినట్లు ఏపీఎం జగదీష్ తెలిపారు. గ్రామ సంఘం ఉపవిధులపై అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు శాంత, ఆయా గ్రామాల వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం చేస్తున్న పలువురు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)

ఎల్లారెడ్డి మండలంలోని అల్మాజీపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం సాతెల్లి కిష్టయ్య ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ సాతెల్లి కిష్టయ్య కుటుంబాన్ని గురువారం పరామర్శించారు. నిరుపేదలు రేకుల షెడ్డులో జీవనం కొనసాగిస్తుండడంతో మానవత దృక్పథంతో ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు ఆదేశానుసారం ఉంటున్న నిరుపేద కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన మహేశ్వరం చంద్రకళ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ వారి వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రామిరెడ్డి, మాజీ జడ్పీటీసీ ఉషగౌడ్, సొసైటీ వైస్ చైర్మన్ పద్మారావ్, అల్మాజీపూర్ సర్పంచ్ మాధవి దత్తు, అల్మాజీపూర్‌పూర్ గ్రామస్తులు కోర్న సాయిలు, హన్మంతు, చిరంజీవి, పెంటయ్య, పాశం భూమారెడ్డి, తుమ్మ బాలకిష్టయ్య, కోర్న లక్ష్మీనారాయణ తదితరులున్నారు.

పనులు గుర్తించాలి : ఎంపీడీవో

నవతెలంగాణ-తాడ్వాయి

ఆయా గ్రామాల్లోని ఉపాధి కూలీలకు పనులు గుర్తించాలని ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. శివారు ప్రాంతాల్లో కూలీలకు పనులు గుర్తించాలని గ్రామాల్లోని నర్సరీలో మొలకలు ఎండిపోకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఏపీవో కృష్ణగౌడ్, ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులున్నారు.

గడపగడపకూ ప్రభుత్వ పథకాల ప్రచారం

నవతెలంగాణ-సదాశివనగర్

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాలతో మండల కేంద్రంలో "గడపగడపకు ప్రభుత్వ పథకాల ప్రచారం" కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అనంతరం రుణమాఫీ, రైతు భరోసా విడుదలవుతున్న సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలుపుతూ, వరినాట్లు వేస్తున్న ప్రాంతంలో కాంగ్రెస్ నాయకులు రైతులను కలుసుకుని కొద్దిసేపు వారితో పాటు పొలం పనులు చేశారు. కార్యక్రమంలో అడ్లూర్ ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ మర్రి సదాశివరెడ్డి, స్థానిక గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు చిందం రాజయ్య, మండల మైనారిటీ అధ్యక్షుడు సాదిక్ అలీ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేష్, వార్డు మెంబర్ జగ్గ బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మెండోర

తెలంగాణలోని ఎస్సి , ఎస్టి , బిసి మరియు జనరల్ గురుకుల పాఠశాలలలో 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశాలకై దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని పోచంపాడ్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ పి.గోదావరి ప్రకటనలో తెలిపారు. 2024-2015 విద్యా సంవత్సరంలో నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు 5వ తరగతి ప్రవేశ పరీక్ష రాయుటకు అర్హులని తెలిపారు. 5వ తరగతికి కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ద్వార ప్రవేశాలు చేసుకోబడును అని సూచించారు. 6 నుండి 9వ తరగతి వరకు మిగులు ఖాళీలకు కూడ దరఖాస్తులు తీసుకోబడును. దరఖాస్తులు చేసుకునే విద్యార్థులు చివరి తేది 01/02/2025 వరకు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు తో పాటు కులము సర్టిఫికేటు , ఆదాయం సర్టిఫికెటు , ఆధార్ కార్డు , ఒక ఫొటో మరియు 100 రూపాయల రుసుము చెల్లించి ఆన్లైన్ లో %ష్ట్రజూం:7/స్ట్రవవ్ ఎష్ట్రస్త్ర.స్త్రశీజ.బఅ% వెబ్సైట్ ద్వార దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

అనుచిత వాఖ్యల పట్ల రాస్తారోకో

నవతెలంగాణ-ఆర్మూర్

వయనాడ్ పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంక గాంధీపై బీజేపీ నాయకుడు బీదరి రమేష్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా నందిపేట్ మండలకేంద్రంలో ఆయన దిష్టి బొమ్మను దగ్ధం చేసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన గొప్ప కుటుంబం గాంధీ కుటుంబం అని అన్నారు. అటువంటి కుటుంబ మహిళపై అనుచిత వ్యాఖ్యలు మాట్లాడటం బీజేపీ నాయకుల సిగ్గు చేటు చర్య అని మండిపడ్డారు. బీజేపీకి మహిళల పట్ల ఎంత గౌరవం ఉందో దేశ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. బీదరి రమేష్ వెంటనే ప్రియాంకగాంధీకి క్షమాపణ చెప్పాలన్నారు. లేకపోతే ఆయన్ను బీజేపీ పార్టీ నుండి సస్పెండ్ చెయ్యాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వైఎస్ గంగాధర్, జమీల్, దమ్మాయి శ్రీను, బైండ్ల ప్రశాంత్, ఎడ్డిగారి నిఖిల్, గొజ్జి రాజేందర్, నద్ముడ భూమన్న, తిమ్మల పోశెట్టి, గుండు హరీష్, పీరాజీ నాగరాజ్, బల్గం దశరథ్, ప్రభుదాస్, మాన్పూర్ భూమేష్, అమీర్, హైమద్, నవాబ్, కల భోజన్న, కదిర్, తబ్రేజ్, మేర శ్రీను, సకలి గంగన్న, సఫూర్ సంతోష్, జోర్పూర్ సాయి,తిమ్మల శివ. తదితరులు పాల్గొన్నారు.

కులాస్పూర్ అంగన్వాడి విద్యార్థుల విహారయాత్ర

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని కులాస్పూర్ గ్రామంలో గల అంగన్వాడి విద్యార్థులకు వారి మానసిక ఉల్లాసం కోసం గ్రామ శివారులో గల విశాలమైన వాతావరణంలో ఉన్న పెద్దమ్మ గుడికి తీసుకువెళ్లారు. పిల్లలకు చదువుతోపాటు మానసిక ఉల్లాసం కూడా అవసరమని అంగన్వాడి సూపర్వైజర్ జాకీర తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రజిత, సుమలత తదితరులు పాల్గొన్నారు

ట్రైబల్ ఎంపవర్‌మెంట్ ట్రైనింగ్‌లో పాల్గొన్న నిజామాబాద్ జిల్లా ఎస్టి సెల్ చైర్మెన్ యాదగిరి



సీతక్కను కలిసిన జిల్లా ఎస్టి సెల్ చైర్మన్ యాదగిరి

నవతెలంగాణ-మోపాల్

నల్గొండ జిల్లాలోని నాగార్జున సాగర్‌లో ట్రైకోర్ -ఆధ్వర్యంలో జరుగుతున్న ట్రైబల్ ఎంపవర్‌మెంట్ ట్రైనింగ్ కార్యక్రమంలో నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ చైర్మెన్ కేతవత్ యాదగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమం జనవరి 4 నుండి 11 వరకు జరుగుతుందని, ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగం గురించి ఈ దేశ ఆదివాసుల కోసం కల్పించిన ప్రత్యేక చట్టాల గురించి అవగాహన కల్పించారు. దేశంలో ఆదివాసుల స్థితిగతుల గురించి వివిధ సమూహాలుగా ఉన్న ఆదివాసుల జీవన విధానాలు, వారి ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితి గురించి తెలుసుకున్నామని తెలిపారు. అలాగే ముఖ్యంగా ఇందిరాగాంధీ ఈ దేశ ఆదివాసుల కోసం చేసిన ప్రత్యేక చట్టాల గురించి యూపీఏ ప్రభుత్వ హయాంలో వచ్చిన ఎఫ్ఆర్ఏ 2006 చట్టం గురించి చాలా విషయాలు చర్చకు వస్తున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణలోని ఆదివాసి పౌరుల జీవన స్థితిగతులను పూర్తిగా అవగాహన చేసుకుని వారి జీవితాలను మెరుగుపరచడానికి తీసుకోవాల్సినటువంటి చర్యలు ప్రభుత్వం తరఫున రూపొందించవలసిన పథకాల గురించి ఒక అవగాహన ఏర్పడడానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. కామారెడ్డి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రాణా ప్రతాప్ ఉపాధ్యక్షులు నరేష్ రాథోడ్, కామారెడ్డి జిల్లా ఎస్ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు వినోద్ నాయకులు మదన్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

మహిళా సాధికారతతో కుటుంబ ఉన్నతి సాధ్యం

- రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు జితేంద్ర మలాని



మహిళలకు కుట్టు మిషన్ అందజేత

నవతెలంగాణ-కంఠేశ్వర్

మహిళ సాధికరతో కుటుంబ ఉన్నతి సుసాధ్యం అని రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు జితేంద్ర మిలాని అన్నారు. ఈ మేరకు గురువారం నగరంలోని బర్కత్పురా నందుగల రోటరీ కార్యాలయంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు అధ్యక్షులు బిరెల్లి విజయరావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ హైదరాబాద్ బి జి ఆర్ సంస్థ సహాయంతో మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు. ఇంతే కాకుండా రోటరీ స్కిల్ సెంటర్ ద్వారా రెండు నెలల నుండి టైలరింగ్ క్లాసులకు హాజరైన మహిళలకు సర్టిఫికెట్లను కూడా అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరీ జిల్లా 3150 డిస్టిక్ ఒకేషనల్ సర్వీస్ చైర్మన్ జితేంద్ర మలాని (రోటరీ క్లబ్ నిజామాబాద్ మాజీ అధ్యక్షులు) హాజరై మాట్లాడారు. మహిళ సాధికారిత తో ప్రతి ఇల్లు అన్ని రకాలుగా ఉన్నతి చెందుతుందని. క్లబ్ వారు అందజేసిన కుట్టు మిషన్లతో మహిళలు కుటుంబానికి తోచిన విధంగా ఆర్థికంగా సంపాదిస్తూ తోడ్పాటు అందిస్తారని ఆశిస్తున్నాను అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఉమెన్ ఎంపవర్మెంట్ రీజినల్ చైర్మన్ సతీష్ షా, క్లబ్ కార్యదర్శి గంగారెడ్డి, కోశాధికారి భరత్ పటేల్, కార్యనిర్వాహణాధికారి ప్రసన్న కుమారి, సభ్యులు వేద్ ప్రకాష్ మిట్టల్, దర్శన్ సింగ్ సోకి, రాజ్ కుమార్ సుబేదార్, ఆర్ జగదీశ్వర రావు, జ్ఞాన ప్రకాష్, ఆకుల అశోక్, రామకృష్ణ, శ్రీకాంత్ జవహర్, సాగర్ మలాని, గోవింద్ జవహర్, జుగల్ సోనీ, చిలక ప్రకాష్, ధీరజ్ రెడ్డి, గోపాల్ సోనీ, ట్రైనర్ నిరీషా మరియు వారి సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

షరతులు లేకుండా జీవన భృతి ఇవ్వాలి



భారీ ర్యాలీగా వస్తున్న బీడీ కార్మికులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

తెలంగాణ రాష్ట్రంలో బీడీ కార్మికులకు షరతులు లేకుండా రూ.4016 జీవన భృతి చెల్లించాలని బహుజన లెఫ్ట్ పార్టీ(బహుజన కమ్యూనిస్టు) బిఎల్పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బిఎల్టీయూ, రాష్ట్ర అద్యక్షులు ఎస్.సిద్ది రాములు డిమాండ్ చేశారు. గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని తిలక్ గార్డెన్ రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుంచి పాత కలెక్టర్ వరకు వేలది మంది బీడీ కార్మకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తక్షణమే బీడీ కార్మికుల జీవన భృతిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రకటన చేయకపోతే తెలంగాణ అన్ని జిల్లాల నుంచి వేలాదిమంది బీడీ కార్మికులతో పాదయాత్రలతో ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత, రాష్ట్ర నాయకులు ఎం.అజయ్, ఎస్.డి.మహిమూద్, ఎస్.డి.సయ్యద్, చాట్ల పోశవ్వ, అరుణ, బిఎల్టీయూ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అడిగినంత ఇస్తేగాని పని కాదు

- లేకుంటే భూముల విక్రయాలు కష్టమే

నవతెలంగాణ-మోర్తాడ్

ప్రభుత్వం ధరణి పథకం ద్వారా రైతుల భూముల సమస్యలను మండల కార్యాలయంలోనే పరిష్కరించే విధంగా నూతన పథకాన్ని తెచ్చింది. కానీ మండల ఆఫీస్ ఆపరేటర్‌కు అడిగినంత ఇస్తేగాని భూముల విక్రయాల మార్పిడి జరగడం కష్టంగా మారిందని రైతులు వాపోతున్నారు. గిఫ్ట్ డీడి, సెల్ డీడి నాలా కన్వర్షన్ రైతు భూములు ఒకరి నుండి మరొకరికి మార్పిడి చేసుకోవడానికి ఆ ఆపరేటర్ చెప్పినంత అప్పజెపాల్సిందే అంటున్నారు. అప్పజెప్పకపోతే తమ భూములు సంబంధిత వాటిలో ఆన్లైన్ కావంటూ ఇవి కావాలంటే తాను చెప్పినంత డబ్బులు చెల్లించాల్సిందేనని బాధితులను భయభ్రాంతులకు గురిచేసి అన్ని తానై నడిపిస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఒక్కొక్క దానికి రెండువేల నుండి 20 వేల రూపాయల వరకు డబ్బులు వసూలు చేసి ఆన్లైన్, పాస్‌బుక్ వచ్చేవరకు తాను దగ్గరుండి చేయిస్తున్నాడని రైతులు వాపోతున్నారు. మొదట రైతులు తమ భూములను మార్పిడి కొనుగోలు విక్రయాలకు సంబంధించి సంబంధిత మీ సేవలు లేదా ఆన్లైన్ సెంటర్ల ద్వారా ధరణి పోర్టల్‌లో డిడి చెల్లించి ఆ రసీదుల ద్వారా మండల కార్యాలయానికి వెళ్లాలి.

అక్కడ సంబంధిత అధికారులు చేయి తడపనిదే పనులు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పలువురు మండల అధికారికి సమాచారం ఇవ్వగా ధరణి ఆపరేటర్‌ను పలుమార్లు మందలించారని, అయినప్పటికీ తన ప్రవర్తన మారకపోవడం డబ్బులు వసూలు చేయడం కొనసాగుతుందని అంటున్నారు. దొనకల్, సుంకేట్, మోర్తాడ్ సత్తుపల్లి చెందిన గ్రామాల్లోని బాధితులను భయభ్రాంతులకు గురి చేస్తూ డబ్బులు చెల్లిస్తే గాని ధృవీకరణ పత్రాలు రావంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని వాపోతున్నారు.



ధరణి కార్యాలయం

మందలించిన మారని ప్రవర్తన...

ధరణి ఆపరేటర్ రైతుల వద్ద అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నాడని తహసిల్దార్ పలుమార్లు మందలించినప్పటికీ తన ప్రవర్తన మారకపోవడంతో ఇటీవల తనపై జిల్లా అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

10న ఎమ్మెల్యేల ఇండ్ల ముందు ధర్నాను జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్
- మండల వైద్యాధికారికి వినతి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

10న ఆశా వర్కర్ల సమస్యలపై ఎమ్మెల్యేల ఇండ్ల ముందు ధర్నా విజయవంతం చేయాలని నూర్జహాన్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఆశా వర్కర్ల మెడికల్ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ.. తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా ఆశా కార్యకర్తల సమస్యలపై శాసనసభలో చర్చించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని తెలిపారు. ఈ ధర్నాలను ఆశ వర్కర్లు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని నూర్జహాన్ పిలుపునిచ్చారు. సమస్యలను పరిష్కారం చేయకపోతే పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆశ యూనియన్ జిల్లా కోశాధికారి రేణుక, జిల్లా ఉపాధ్యక్షురాలు సుకన్య, రేవతి, అనిత, లలిత, గీత, గౌరీ, సుమలత, ఆశ వర్కర్‌లు, తదితరులు పాల్గొన్నారు.



సీతక్కను కలిసిన జిల్లా ఎస్టి సెల్ చైర్మన్ యాదగిరి

బాలుర ఉన్నత పాఠశాలలో పలు కార్యక్రమాలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్ పాఠశాలలో గురువారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. అంతర్జాతీయ హిందీ దినోత్సవం, తిథి భోజనం కార్యక్రమం, భారత సేవా రత్న అవార్డు గ్రహీతకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. హిందీ దినోత్సవం సందర్భంగా బాయ్స్ పాఠశాలలో గతంలో పనిచేసిన అమర్ సింగ్ హిందీ ఉపాధ్యాయుని కుమారుడు రజనీష్ కిరాడ్ మాతృమూర్తి లితిక కిరాడ్, పండరినాథ్ హిందీ లెక్చరర్ సతీమణి, ఎం.రాజన్న డాక్టరేట్ పొందిన సందర్భంగా జడ్పీహెచ్ఎస్ బాయ్స్ పాఠశాల హిందీ ఉపాధ్యాయులు అంజద్, విమల, తదితరులు పాల్గొని సన్మానించారు. మధ్యాహ్నం భోజనంలో విద్యార్థులకు తిథి భోజనంలో భాగంగా వెజ్ బిర్యానీ, డబల్ కా మీఠా అందించారు. విందు భోజనంను రజనీష్ కిరాడ్, ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య హిందీ ఉపాధ్యాయులు ఆంజాద్, విమల ఏర్పాటు చేశారు. ఈ హిందీ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు హిందీ నాటిక, హిందీ పాటల కార్యక్రమాలు నిర్వహించారు.



సన్మానించిన పాఠశాల ఉపాధ్యాయ బృందం

జాతీయ స్థాయిలో భారత సేవ రత్న పురస్కారం అవార్డు గ్రహీతకు సన్మానం...

పట్టణానికి చెందిన సామాజిక సేవకుడు జాతీయస్థాయిలో భారత పురస్కార అవార్డు గ్రహీత పట్వారీ తులసి కుమార్ ను సన్మానించినారు. ఆర్మూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి కావడం ఎంతో గర్వకారణం అని అన్నారు. భవిష్యత్తులో ఈ పాఠశాలలో వివేకానందుని, అబ్దుల్ కలాం విగ్రహావిష్కరణ పూర్వ విద్యార్థుల సహకారంతో ఏర్పాటు చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- జిల్లా రవాణాశాఖ అధికారి ఉమామహేశ్వరరావు
- శ్రీ భాషిత పాఠశాలలో రోడ్డు భద్రత మాసోత్సవాలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని శ్రీ భాషిత పాఠశాలలో గురువారం రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రవాణాశాఖ అధికారి ఉమామహేశ్వరరావు, పట్టణ ఎంవీఐ వివేకానందరెడ్డి, రోహిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంవిఐ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు, ప్రమాదం నుండి రక్షణ సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్, డ్రైవింగ్ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి జిల్లా రవాణాశాఖ అధికారి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రోడ్డు భద్రత గురించి, రోడ్డు ప్రమాదాల నివారించడానికి ఎలాంటి నియమాలు పాటించాలో విద్యార్థులకు వివరించారు. రోడ్డు భద్రత విషయంపైన విద్యార్థులకు ప్రశ్నలు అడిగి సమాధానం చెప్పిన వాళ్ళకి ప్రోత్సాహక బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటుచేసి వారిలో అవగాహనను పెంచడంతోపాటు సమాజాన్ని సురక్షితంగా తయారు చేయడంలో మా వంతు ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. ఈకార్యక్రమం నిర్వహించినందుకు కరస్పాండెంట్ రవాణాశాఖ అధికారులందరికీ అభినందనలు తెలిపి సన్మానించారు.మద్యం తాగి వాహనం నడిపితే ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందో విద్యార్థులు స్కిట్ ద్వారా వివరించారు. అంతేకాకుండా విద్యార్థులు మోటార్ వాహనాల పైన వెళ్తున్న వారికి హెల్మెట్ ధరించాలని వేగంగా వెళ్లొద్దు, ప్రాణం ముద్దు అనే నినాదాలతో వాహనదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్ పర్సన్ షాబాజ్ ఉద్దీన్, ప్రిన్సిపల్, సహప్రదనోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న రవాణాశాఖ అధికారి

పాఠశాలల్లో సంక్రాంతి సంబరాలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని విజయ్ హైస్కూల్, స్మైల్స్, కాంతి హైస్కూల్‌లోగల సంక్రాంతి పండగ సంబురాలను గురువారం సంబురంగా నిర్వహించారు. విజయ్ హైస్కూల్ ప్రిన్సిపాల్ కవితా దివాకర్ మాట్లాడుతూ... ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతిని మూడు రోజుల పాటు ఎంతో ఆనందంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ మూడు రోజుల్లో మొదటి రోజు బోగిమంటలు, రెండవ రోజు పొంగలి, పిండివంటలు చేస్తారని, మూడవ రోజు గో-పూజలతో ఆనందంగా జరుపుకుంటారనీ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

పెర్కిట్ కాంతి హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు...

కాంతి హైస్కూల్‌లో విద్యార్థులకు భోగి పండ్లు పోయడం, గాలిపటాలు ఎగర వేయించడం, రంగోలి నిర్వహించారు. కార్యక్రమంలో ఫౌండర్ గంగారెడ్డి, డైరెక్టర్ హిమారాణి, డైరెక్టర్ ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. రంగోలిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అతిథులుగా వచ్చిన తల్లిదండ్రులు విజేతలుగా ప్రకటించారు. వారికి గంగారెడ్డి, డైరెక్టర్ బహుమతులు అందజేశారు. గంగారెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు తెలిపారు.



చిన్నారులకు బోగి పండ్లు పోస్తున్న ఉపాధ్యాయులు

స్మైల్స్ పాఠశాలలో...

స్మైల్స్‌ద స్కూల్‌లో సంక్రాంతి పండుగ జరుపుకున్నారు. విద్యార్థులు అందరూ సంప్రదాయం బద్ధంగా దుస్తులు ధరించి వచ్చారు స్మైల్స్ స్కూల్ కరస్పాండెంట్ షబానా గోహర్ మాట్లాడుతూ సంక్రాంతి, భోగి, కనుమ ప్రత్యేకతను వివరించారు. విద్యార్థినులు రంగోలి వేస్తూ ఉల్లాసంగా సెలబ్రేట్ చేసుకున్నారు. విద్యార్థులు పతంగులు ఎగిరేసి సంబరపడ్డారు. పాఠశాల స్టాఫ్ పాల్గొన్నారు.

మద్యం తాగి న్యూసెన్స్ చేసిన వ్యక్తికి ఐదు రోజుల జైలు శిక్ష

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

గ్రామానికి చెందిన ఎం. సుమన్ అనే వ్యక్తి మద్యం తాగి న్యూసెన్స్ చేయడంతో ఐదు రోజులు సాధారణ జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. ఆర్మూర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ ముందు హాజరు పరచగా, ఐద రోజుల సాధారణ జైలు శిక్ష విధించారని ఎస్ఐ తెలిపారు.

పడగల్ గ్రామంలో జొన్న పంట పరిశీలన

నవతెలంగాణ-(వేల్పూర్) ఆర్మూర్

మండలంలోని పడగల్ గ్రామంలో వివిధ పంటలను మండల వ్యవసాయ అధికారిని ఎస్.శృతి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యంగా రైతులు యాసంగిలో జొన్న పంటలో వచ్చు వివిధ పురుగులను గుర్తించారు. వాతావరణ దృశ్య జొన్న పంటలో పేను బంక అధికంగా ఉన్నట్టు గుర్తించారన్నారు. మొక్కలపై తేనె మంచు, చీమలు ఉండటం అఫీడ్స్‌కు సూచన అని తెలిపారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎస్.సాయిరాం రాజు, షేక్ షబ్బీర్, ప్రశాంత్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

పసుపు యంత్రాలను సబ్సిడీపై అందించాలి

- పసుపు రైతుల వినతి
- వ్యవసాయ కమిషన్ చైర్మన్‌కు స్వాగతం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

పసుపు రైతుల కోసం పసుపు ఉడకపెట్టే యంత్రాలు, పసుపు డ్రమ్ములు, టార్పాలిన్స్ మొదలగు వాటిని ప్రభుత్వం సబ్సిడీపై అందించాలని కోరారు. గురువారం మండల కేంద్రంలోని పసుపు పరిశోధన కేంద్రంలో ఏర్పాటు చేసిన పసుపు రైతులతో ముఖాముఖి చర్చ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వ్యవసాయ కమిషన్ చైర్మన్ ఎం.కోదండ రెడ్డి, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్‌రెడ్డిలకు స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రైతుల తరపున పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. రైతుల కోరికలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని కోదండ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, డైరెక్టర్లు కొరిపెల్లి లింగారెడ్డి, భూత్ పురం మహిపాల్, జైడి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

గ్రంథాలయ ఏర్పాటు కోసం స్థల పరిశీలన



సన్మానించిన పలువురు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండలకేంద్రంలో ప్రభుత్వ గ్రంథాలయం ఏర్పాటు చేయాలని జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డిని స్థానిక కాంగ్రెస్ నాయకులు కోరడంతో గురువారం ఆయన ఏర్గట్లను సందర్శించి గ్రామ కమిటీ పెద్దలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాల్కొండ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ సునీల్ రెడ్డి ఆదేశానుసారం ఏర్గట్లకు వచ్చానని అన్నారు. గ్రంథాలయానికి అనువైన గదిని చూయిస్తే, ఫర్నీచర్, విజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు, దినపత్రికలు, అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామకమిటీ పెద్దలు రాజారెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్, నాయకులు గడ్డం జీవన్ రెడ్డి, ముస్కు మోహన్ రెడ్డి, బద్దం లింగారెడ్డి, పన్నాల నర్సారెడ్డి, దండేవోయిన సాయికుమార్, గ్రామ కమిటీ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

● మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య

నవతెలంగాణ-ఆర్మూర్

ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని మున్సిపల్ చైర్పర్సన్ లావణ్య శ్రీనివాస్ అన్నారు. బిగ్ టీవీ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించడం నిరుపేదలకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ మహిళ సంగా భవనంలో బిగ్ టివి ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్పర్సన్ విచ్చేసి మాట్లాడుతూ, ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగపరచుకోవాలని చెప్పారు. ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బీపీ ,షుగర్, థైరాయిడ్, మోకాలు నొప్పులు ఈసీజీ ఇతరత్రా ఆరోగ్య సమస్యలను వైద్యనిపుణులు పరీక్షించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మెడికవర్ వైద్య నిపుణులు,మాజీ ఎంపీటీసీ అబ్దుల్ నయీమ్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

నవతెలంగాణ-సదాశివనగర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డిలో పోలీస్ వారి ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలపై అవగాహనా సదస్సును కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.శోభారాణి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సదాశివనగర్ సీఐ సంతోష్‌కుమార్, ఎస్ఐ రంజిత్, ఎంవీఐ మహేష్ హాజరై రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్, వాహనాలు నడిపేటపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డ్రైవింగ్ లైసెన్సు ఎలా పొందాలనే అంశాలపై అవగాహన కల్పించారు. అక్టోబర్ 24న కళాశాలలో ఉన్న విద్యార్థులకు కల్చరల్ కమిటీ, పోలీస్ వారి పర్యవేక్షణలో 'మై రోల్ ఇన్ మేకింగ్ తెలంగాణ ఏ డ్రగ్ ఫ్రీ స్టేట్' అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఇందులో గెలుపొందిన ముగ్గురు విద్యార్థులు శ్రీవాసవి, ప్రవళిక, చైతన్యకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ మీనా, డా.శ్రావణి, అకాడమిక్ కోఆర్డినేటర్ వనజ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

యంత్రాల పనితీరుపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి

● రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి
● పసుపు పరిశోధన కేంద్రాన్ని సందర్శించిన కమిషన్ సభ్యులు
● ప్రకటనకే పరిమితమైన రైతులతో ముఖాముఖి ● నిరాశతో వెనుదిరిగిన రైతులు

నవతెలంగాణ కమ్మర్ పల్లి

మండల కేంద్రంలోని కొండ లక్ష్మణ్ బాపూజీ పసుపు పరిశోధన స్థానాన్ని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, సభ్యులు గురువారం సందర్శించారు. వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి తో పాటు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అంకిత్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, భవాని రెడ్డి, ఐసీఏఆర్ ఐఐఓఆర్ బోర్డు సభ్యుడు కే.సాయి రెడ్డి తదితరులు పశు పరిశోధన స్థానాన్ని సందర్శించారు. వారికి అక్కడి సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పరిశోధన కేంద్రంలో శాస్త్రవేత్తలతో కోదండ రెడ్డి ముచ్చటించారు. పరిశోధన కేంద్రం ఆవరణలో ఏర్పాటుచేసిన పసుపు యంత్రాలను, వివిధ పసుపు రకాల స్టాళ్లను పరిశీలించారు. పసుపు యంత్రాల పనితీరును, వివిధ పసుపు రకాలు, వాటిలో ఉండే కురుకుమిన్ శాతంపై పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త మహేందర్, కమిషన్ చైర్మన్ కోదండరెడ్డికి వివరించారు. క్షేత్రస్థాయిలో యంత్రాల పనితీరుపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య, వైస్ చైర్మన్ సుంకేట బుచ్చన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి, కిషన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగేల ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రకటనకే పరిమితమైన ముఖాముఖి.....

మండల కేంద్రంలోని పసుపు పరిశోధన స్థానంలో గురువారం పసుపు రైతులతో రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్, సభ్యులతో పాటు ఉద్యానవన శాఖ అధికారులు రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారని పరిశోధన స్థానం అధికారులు బుధవారం ప్రకటన విడుదల చేశారు. అందుకు విరుద్ధంగా గురువారం రైతులతో ఎలాంటి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించకుండానే వచ్చారు, వెళ్లారు అన్నట్టుగా వ్యవహరించారు. పలువురు కాంగ్రెస్ నాయకులు రైతులకు సంబంధించిన పలు సమస్యలపై కమిషన్ చైర్మన్ కు వినతి పత్రాలు అందజేశారు.

రైతులు నిలదిస్తారనే భయంతోనేనా?

స్థానిక పసుపు పరిశోధన స్థానంలో ఏర్పాటు చేసిన రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించకుండానే కమిషన్ చైర్మన్, సభ్యులు, అధికారులు సందర్శించి వెళ్లిపోవడంపై పలువురు రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖాముఖి కార్యక్రమం కోసం పరిశోధన కేంద్రంలో టెంట్లు వేసి, హాజరయ్యే రైతుల కోసం కుర్చీలను కూడా ఏర్పాటు చేశారు. అయితే రైతులతో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమంలో రైతుబంధు, రైతు రుణమాఫీ, రైతుల సమస్యలపై ఎక్కడ నిలదీస్తారోనన్న భయంతోనే ముఖాముఖి కార్యక్రమం నిర్వహించకుండానే కమిషన్ చైర్మన్, సభ్యులు సందర్శనకే పరిమితమయ్యారని అసంతృప్తి వ్యక్తం చేశారు.

సమాచారం లేకుండా కార్యక్రమం సరికాదు.. రైతు బద్దం మోహన్ రెడ్డి

పసుపు పరిశోధన కేంద్రం పరిధిలోని గ్రామాల పసుపు రైతులకు సమాచారం ఇవ్వకుండానే రైతులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేయడం సరైంది కాదని మండలంలోని ఉప్లూర్ గ్రామానికి చెందిన రైతుబంధు మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సమాచారం తెలిసి వచ్చిన రైతులతో కూడా వ్యవసాయ కమిషన్ చైర్మన్, సభ్యులు, అధికారులు మాట్లాడకుండానే వెళ్లిపోవడం రైతులను అవమానించడమేనన్నారు. ముఖాముఖి పేరుతో రైతులను పిలిచి అవమానించడం ఎందుకని ఆయన పరిశోధన కేంద్రం అధికారులను ప్రశ్నించారు. కమిషన్ చైర్మన్, సభ్యులు రైతులతో మాట్లాడి రైతుల సమస్యలను అడిగి తెలుసుకుంటే బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు.



యంత్రాన్ని పరిశీలిస్తున్న కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, సభ్యులు

గుట్టను పట్టాచేసి ఉపాధి కల్పించాలి

● కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండల కేంద్రంలోని ఇందిరానగర్ కాలనీలో నివసిస్తున్న ఒడ్డెర కార్మిక సంఘానికి (తమిళనాడు) కస్తూర్బా పాఠశాల, ఆదర్శ పాఠశాల సమీపంలో గల గుట్టను పట్టా చేసి ఇవ్వాలని కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. 1962 సంవత్సరంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం తమిళనాడు నుంచి తమ కుటుంబాలను ప్రభుత్వం తీసుకువచ్చి ఇక్కడ పనులు చేయించుకున్నారని, ఇప్పుడు మాకు ఎటువంటి పనులు లేకపోవడంతో గుట్టలలో రాళ్ల కొట్టుకుంటూ జీవం కొనసాగిస్తున్నామని అన్నారు. గుట్టల్లో రాళ్ళు కొట్టడంతో ఫారెస్ట్ అధికారులు, స్థానిక తాసిల్దారు తమను బెదిరిస్తున్నారని, గుట్టను మాకు పట్టా చేసి తమకు ఉపాధి కల్పించాలని కలెక్టర్‌కు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు దేవారం తదితరులు ఉన్నారు.

ఒకరోజు జైలు శిక్ష

● అర్ధరాత్రి వరకు టీ పాయింట్, పాన్‌షాప్ ఓపెన్ ఉంచినందుకు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నగరంలోని ఐదవ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి వరకు టీ పాయింట్, పాన్‌షాప్ తెరిచినందుకు ఒక రోజు జైలు శిక్ష విధించినట్టు ఐదవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గంగాధర్ గురువారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. 5న బాబన్సాహ పహాడ్ ఏరియాలో అబ్దుల్ హాఫి అర్ధరాత్రి వరకు టీ పాయింటు, పాన్‌షాప్ ఓపెన్ చేసి ఉంచడంతో కేసు నమోదు చేసినట్టు తెలిపారు. 9న అతనిని నిజామాబాద్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ అబ్దుల్ హాఫీకి ఒక రోజు జైలు శిక్ష విధించినట్టు పేర్కొన్నారు.

పల్లె తండాల నుంచే తడాఖా చూపించాలి

● సమన్వయకర్త షౌకత్ అలీ

నవతెలంగాణ-తాడ్వాయి

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మారుమూల ప్రాంతాల తండాల నుంచే ఆయా పార్టీలకు తడాఖా చూపించాలని కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయకర్త చౌకత్ ఆలీ అన్నారు. గురువారం మండలంలోని పల్లె గడ తండాలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రజాపాలనలో ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, స్థానిక ఎన్నికల్లో తాము బలపరిచే అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి ఇందిరమ్మ కళలను నిజం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లక్ష్మణ చారి, జలంధర్‌రెడ్డి, అంబీర్ శ్యామ్‌రావు, రాజీవ్, మహిళా ఉపాధ్యక్షురాలు మమత, రాజేశ్వర్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులున్నారు.

కబురస్థాన్‌ను పరిశీలించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందుప్రియ

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలోని 4వ వార్డులోని కబురస్థాన్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ గురువారం పరిశీలించారు. గల్లిలోని పిచ్చి మొక్కల సమస్య ఉందని కౌన్సిలర్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడంతో ఆమె వెంటనే స్పందించి పిచ్చిమొక్కలను మున్సిపల్ కార్మికులతో దగ్గరుండి శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పిడుగు మమత సాయిబాబా, చోట్ల వంశీ, తయాబ సుల్తానా సలీం, ఇమ్రాన్ లడ్డు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

నవతెలంగాణ-భిక్కనూర్(రాజంపేట్)

రాజంపేట్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో కామారెడ్డి సిఎఫ్ఎల్ (ఎస్.ఎస్.టి) స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గ్రామస్తులకు పిఎంఎస్‌బీవై, పిఎంజెజెబివై కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలు, బ్యాంకింగ్ సేవలు, సైబర్ మోసాలపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.టి స్వచ్ఛంద సంస్థ సభ్యులు రాజు, ఆనంద్‌రెడ్డి, గ్రామ సంఘం కార్యవర్గం సభ్యులు లావణ్య, రాణి, సీసీ భాగయ్య, వీవోఏ సాయిలు, గ్రామస్తులు, తదితరులున్నారు.

పంచాయతీరాజ్ సంఘటన కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న జిల్లా కోఆర్డినేటర్ గీరెడ్డి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో రాష్ట్రస్థాయి రాజీవ్‌గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన కార్యవర్గ సమావేశంలో గురువారం జిల్లా కోఆర్డినేటర్ గీరెడ్డి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. అధ్యక్షుడు సిద్ధ రామేశ్వర్‌కు శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాలు అందజేశారు.

అయోడిన్ పోషకాలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఇనిస్ట్యూట్ ఆఫ్ గ్లోబల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అయోడిన్ పోషకాలపై అవగాహన కల్పించారు. ఇంటి వద్ద ప్రతిరోజు వాడుకునే ఆహార పదార్థాలను శుభ్రంగా ఉంచుకునేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఆహార పదార్థాలను వాడే ముందు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంస్థ ప్రతినిధి పోచయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.వెంకటలక్ష్మి, పిఆర్టియు మండల అధ్యక్షులు టి.సోమలింగంగౌడ్, ఉపాధ్యాయులు కృష్ణ, సాయన్న, రాజేశ్వర్, ప్రభాకర్, రాధా తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-నవీపేట్

పోలీస్ స్టేషన్ పరిధిలోని కోస్లి శివారులో చెట్టుకు ఉరి వేసుకుని లక్ష్మణ్ (43) ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై వినయ్ కుమార్ గురువారం తెలిపారు. కోస్లి గ్రామానికి చెందిన లక్ష్మణ్ గత కొన్ని రోజులుగా మానసిక స్థితి బాగోలేక చికిత్స పొందుతున్నాడని, నూతనంగా ఇల్లు నిర్మాణం జరగడంతో అప్పులు తీర్చలేక ఇబ్బందులు పడుతుండేవాడు. అప్పుడప్పుడు కుటుంబ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేసేవాడని అన్నారు. అప్పుల బాధ, మనసిక స్థితి బాగోలేక గురువారం ఉదయం తన వ్యవసాయ భూమిలోని వేపచెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడని తెలిపారు. భార్య ప్రేమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు వినయ్ కుమార్ తెలిపారు.

పోగొట్టుకున్న మొబైల్ అప్పగింత

నవతెలంగాణ-భీంగల్ రూరల్

వివిధ కారణాల వల్ల భీంగల్ మండల పరిధిలో పోగొట్టుకున్న (2) ఫోన్లను సీఇఐఆర్ పోర్టల్ ద్వారా గురువారం ఎస్ ఐ మహేష్ రికవరీ చేసి చేశారు. దాన్ని ఫిర్యాదుదారునికి అందజేశారు. ఫోన్‌దొరకడంతో పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

రెంజర్ల పాఠశాల విద్యార్థిని ప్రతిభ



దక్షిణ భారత స్థాయి ప్రదర్శనకు ఎంపికైన విద్యార్థి

నవతెలంగాణ-ముప్కాల్

రెండు రోజులుగా మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్లలో జరిగిన రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ పోటీల్లో రెంజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని అంకిత పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు ప్రధానోపాధ్యాయులు జక్కుల రవి కుమార్ గురువారం తెలిపారు. ఈ ప్రదర్శనలో విద్యార్థిని ప్రదర్శించిన సహజ పద్ధతిలో ఆహార పదార్థాలు పురుగు పట్టకుండా నిల్వ చేయడం అనే అంశంపై ఉత్తమ ప్రతిభతో దక్షిణ భారత స్థాయిలో జరిగే విజ్ఞాన ప్రదర్శనకు ఎంపిక అయిందని తెలిపారు. జాతీయ స్థాయి ప్రదర్శనకు ఎంపిక కావడంతో రెంజర్ల గ్రామస్తులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు. విద్యార్థినికి గైడ్ లైన్స్ ఇచ్చిన ఉపాధ్యాయులు మల్లేష్‌ను సైతం అభినందించారు..

నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన మాదిగ సంఘం, మండల ఎమ్మార్పీఎస్ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాదిగ సంఘం అధ్యక్షులుగా గడ్డల రాజేశ్వర్, ఉపాధ్యక్షులుగా నరేష్, కోశాధికారి గుంటి నరేష్, ప్రధాన కార్యదర్శిగా గడ్డల గంగాధర్, కార్యదర్శిగా గడ్డల శేఖర్‌ను ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులుగా గడ్డల జగన్ (ముప్కాల్), ప్రధాన కార్యదర్శిగా రాకేష్ మాదిగ (రెంజర్ల), ఉపాధ్యక్షులుగా మట్ట రాజేశ్వర్ (నల్లూర్), ప్రచార కార్యదర్శిగా గడ్డల రాజేశ్వర్ (ముప్కాల్), శేఖర్ మాదిగ (కొత్తపల్లి)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన కమిటీ సభ్యులకు మాదిగ సంఘం నాయకులు అభినందనలు తెలిపారు..

మధ్యాహ్న భోజనం పరిశీలన



మాట్లాడుతున్న తహసీల్దార్

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తహసిల్దార్ శ్రావణ్ కుమార్ గురువారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి పాఠశాలలో మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ కార్మికులు పరిసరాల పరిశుభ్రత, వంట పాత్రల పరిశుభ్రత, వంట సామాను జాగ్రత్తగా భద్రపరచడం లాంటిపై ప్రత్యేక శ్రద్ధను తీసుకోవాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.వెంకటలక్ష్మి, టిఆర్టి మండలాధ్యక్షుడు సోమలింగం గౌడ్, రెవెన్యూ సిబ్బంది కోసం తదితరులు పాల్గొన్నారు.

హుండి సొత్తుతో పట్టుబడ్డది

ఎస్‌బిఐ మినీ బ్యాంకు నిర్వాహకులే

● చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు
● మూడు రోజులుగా ఎస్‌బిఐ ఖాతాదారులకు ఇబ్బందులు

నవతెలంగాణ- ధర్పల్లి

మండల కేంద్రంలో ఎస్‌బిఐ సర్వీస్‌సెంటర్ నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులు నాలుగు రోజుల క్రితం 10 లక్షల 50 వేల నగదుతో పోలీసులకు పట్టుబడ్డ విషయం తెలిసిందే. వీరిద్దరితోపాటు మండలకేంద్రానికి చెందిన మరో ఏడెనిమిది మంది యువకులు గత రెండు సంవత్సరాలుగా హుండీ దందా చేస్తున్నట్లు గ్రామాల్లో ఆరోపణలు వినిపిస్తున్నాయి . పోలీసులకు పట్టు బడ్డ సొత్తు హుండీ డబ్బులేనని, వీరు ప్రతిరోజు సుమారు 20 నుండి 30 లక్షల రూపాలు పంపిణి చేస్తుంటారని, వీరి వ్యాపారం గత రెండు సంవత్సరాలనుండి, మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుందని మండలంలోని ఆయాగ్రామాల ప్రజలు చెప్పుకుంటున్నారు. వీరు నిర్వహించే ఎస్‌బిఐ సర్వీస్ సెంటర్ అనేది వీరికి ఒక అడ్డాగా మారిందని, ఎవరికీ అనుమానం రాకుండా హుండీ డబ్బులను యథేచ్ఛగా లావాదేవీలను కొనసాగిస్తున్నరని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా వీరు డబ్బులతో పోలీసులకు పట్టు బడటం కేసు కావడంతో, నాలుగు రోజులుగా ఎస్‌బిఐ ఫ్రాంఛైజీలు మూతబడ్డాయి. దీంతో చిన్న, చిన్న బ్యాంకు లావాదేవీలక వీ వద్దే ఖాతాదారులు డబ్బులను జమ చేసేవారు.. అలాగే డ్రా చేసేవారు బ్యాంకులకు వెళ్తున్నారు. చిన్న డబ్బు తీయాలన్న, వేయాలన్న గంటల తరబడి నిలబడి ఉండవలసి వస్తుందని ఖాదారులు బ్యాంకు అధికారులపై కసురుకుంటున్నారు. ఫ్రాంఛైజిలు నిర్వహించే సదరు ఇద్దరు వ్యక్తులు అధిక లాభాలకు కక్కుర్తిపడి ఉన్న ఊడకొట్టుకున్నట్లయిందని, గతంలో వీరు ఒకసారి పట్టు బడ్డ వీరిలో మార్పు రాలేదని అంటున్నారు. బ్యాంకు అధికారులు స్పందించి వారి స్థానంలో మరొకరికి ఉపాధి చూపిస్తూ మరొకరికి ఫ్రాంఛైజి ఇచ్చి మండల కేంద్రంలో కొనసాగించాలని, ఖాతాదారులు బ్యాంకు అధికారులను కోరుతున్నారు. ప్రభుత్వం ప్రజలకు సులువుగా పనులు నిర్వహించే సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన ఎస్‌బిఐ ఫ్రాంఛైజీలను కొందరు కక్కుర్తిపడి బ్యాంకు పేరునే చెడ్డ పేరు తెచ్చి పెట్టుతున్నారని తెలిపారు. ఇలాంటి వారికి తగిన బుద్ధి చెప్పాలంటే వారి పేరున ఉన్న ఫ్రాంఛైజీలను తొలగించి ఇతరులకు ఉపాధి కల్పించాలని ఖాతాదారులు కోరుతున్నారు .



ఎస్‌బీఐ సేవాకేంద్రం

గోలిలింగాల్ పంచాయతీ కార్యదర్శిని సన్మానించిన గ్రామస్తులు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని గోలిలింగాల గ్రామానికి నూతనంగా విధుల్లో చేరిన పంచాయతీ కార్యదర్శి సంతోషంను గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి సురేందర్‌గౌడ్, కార్తీక్ రామస్వామి, రాములు, సత్తయ్య, సాయిలు, కిషన్, దావీదు తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ బాధితుడికి అప్పగింత

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన ప్రభు కిరణ్ గతంలో ఫోన్ దొంగతనం కావడం చేత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దొంగలించబడిన ఫోన్ తిరిగి ఎస్సై ఆంజనేయులు గురువారం బాధితుడికి అప్పగించారు.

చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు

● ఎస్ఐ విజయ్‌కొండ

నవతెలంగాణ-మద్నూర్

చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ విజయ్‌కొండ అన్నారు. గురువారం మద్నూర్ మండల కేంద్రంలో గాలిపటాలు అమ్మే దుకాణాలను తనిఖీ చేశారు

బిసి హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూరు పట్టణ కేంద్రంలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు మెడికల్ అధికారి దివ్య వైద్య పరీక్షలు నిర్వహించారు. భోజన సమయంలో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థులు వైద్యులు సూచించిన విధంగా మందులు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ వెంకటరమణ, హాస్టల్ వార్డెన్ సునీత, ఏఎన్ఎం శ్యామల, ఆశావర్కర్లు, విద్యార్థులు ఉన్నారు.

వైద్యుల సూచనల ప్రకారం మందులు వాడాలి

నవతెలంగాణ-భిక్కనూర్(రాజంపేట్)

వైద్యుల సూచనల ప్రకారం గర్భిణులు మందులు వాడాలని మెడికల్ అధికారి విజయ మహాలక్ష్మి తెలిపారు. గురువారం రాజంపేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమ్మఒడి కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రతి నెల క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సంగీత, సూపర్వైజర్ మంజూర్, ఆశావర్కర్లు, గర్భిణులు తదితరులున్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల టోర్నమెంట్

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు ఆదేశానుసారం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు మైనార్టీ మండలాధ్యక్షులు ఇమామ్ తెలిపారు. ఈనెల 10న శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు డ్రా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల యువకులు ఎంట్రీ ఫీజ్ రూ.1000 చెల్లించి పేరును నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఇందులో గెలుపొందిన అభ్యర్థులకు మొదటి బహుమతి రూ.7777, రెండవ బహుమతి రూ.5555 అందజేయనున్నట్లు వివరించారు. ఆసక్తి గల క్రీడాకారులు 9912150547, 9959181006 నెంబర్లకు సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

● సొసైటీ చైర్మెన్ జనార్దన్ రెడ్డి

నవతెలంగాణ-ధర్పల్లి

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పేద ప్రజలకు వరంగా మారాయని హొన్నాజీపేట్ సొసైటీ చైర్మెన్ జనార్దన్ రెడ్డి అన్నారు . గురువారం అయన హొన్నాజీపేట గ్రామంలోని ఐదుగురు లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఆసుపత్రుల భారాన్ని తగ్గించే దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేయూత అందించి వారిని ఆదుకుంటుందని అన్నారు. అలాగె 26 జనవరి నుండి పేదలకు ప్రభుత్వం రేషన్ కార్డులు జారీ చేయనుందని హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్నివర్గాలకు ఆదుకునే దిశగా రేవంత్ ప్రభుత్వం అడుగులేస్తోందని, మరికొద్ది రోజుల్లో రైతు సోదరులకు రైతు భరోసా అందించి ,పేదలకు సన్న బియ్యం అందించనుందని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భగవాన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు సుభాష్ రెడ్డి, నీరడి గంగాధర్, నిమ్మల మోహన్, గ్రామా శాఖా అధ్యక్షుడు రవీందర్, జాన్ రెడ్డి, నారబోయిన రాజేందర్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు .



చెక్కు అందజేస్తున్న సొసైటీ చైర్మన్